నమస్తే తెలంగాణ

వరంగల్

రూరల్

వాతావరణం
గరిష్ఠం 31°
కనిష్ఠం 12°

శుక్రవారం 05, జనవరి 2018 ntnews.com ntwglrl.com పేజీలు : 16



దర్గాగా దర్శనం

మధ్య పేజీల్లో

- ఈసారీ టిక్కెట్లు లేవు..!
- 400 హుండీల వినియోగం
- తొలిసారి క్వాలిటీ కంపెనీ పేయింట్స్
- 25కిలో మీటర్ల పరిధిలో ఫ్లడ్ లైట్లు
- మరో రెండు కల్యాణ కట్టల ఏర్పాటు





టమాట ధర ఢమాల్..!

- రోజు రోజుకూ తగ్గుతున్న ధరలు
- కిలోకు పది రూపాయలే
- పెట్టెకురూ.80 నుంచి రూ.100
- కూలి, రవాణా ఖర్చులు కూడా రాని పరిస్థితి
- కష్టాల్లో రైతులు - 2లో

టమాట ధరలు రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. రోజురోజుకూ తగ్గుతున్న ధరలతో ఆందోళనలో పడ్డారు. పెట్టుబడి మాట దేవుడెరుగు.., కనీసం కూలి, రవాణా ఖర్చులు వచ్చే పరిస్థితి లేదని దిగాలు చెందుతున్నారు. రెండు, మూడు నెలల క్రితం మార్కెట్‌లో కిలో వంద రూపాయలకు పైగా పలికిన ధర ఒక్కసారిగా పదిరూపాయలకు పడిపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. వానకాలంలో సాగు చేసిన వరి, మొక్కజొన్న, పసుపు, మిర్చి పంటలు ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిని ఆశించిన దిగుబడి రాలేదు. దీంతో కూరగాయల పంటల మీద ఆధారపడినా వారికి నిరాశే ఎదురవుతున్నది. గత జూలై, ఆగస్టు నెలల్లో టమాట పెట్టె (25కిలోలు) రూ.1500 నుంచి రూ.1700 వరకు ధర పలుకగా, ప్రస్తుతం రూ.80 నుంచి రూ.100 వందకు పడిపోవడం రైతులకు తీవ్రంగా కలిచివేస్తున్నది.

- నర్సంపేట రూరల్ విలేకరి



ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయాలి

- పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి
- సేఫ్ అండ్ సెక్యూర్ సిటీగా వరంగల్‌ను తీర్చిదిద్దాలి
- డీజీపీ మహేందర్‌రెడ్డి
- తొలిసారి వరంగల్ పర్యటన, నేరాలపై ఆరా
- కమాండ్ కంట్రోల్ సెంట్రల్ పనుల ప్రారంభం
- పోలీస్ టవర్స్ పనుల పర్యవేక్షణ - 14లో

డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మహేందర్‌రెడ్డి గురువారం తొలిసారిగా వరంగల్‌కు వచ్చారు.. హన్మకొండలో కమాండ్ కంట్రోల్ సెంట్రల్ పనులను ప్రారంభించి, పోలీస్ టవర్స్ పనులను పర్యవేక్షించారు.. నిట్ లో పోలీసు అధికారులతో నేరాలు, నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు.. ప్రజలతో ఫ్రెండ్లీగా ఉంటూ సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు.

- నయీంనగర్ విలేకరి



నెక్కొండ: పెద్ది సుదర్శన్‌రెడ్డికి బొట్టు పెడుతున్న మహిళ

పల్లె ప్రగతికి విశేష స్పందన

- పెద్దకొర్పోలు, నాగారం, చిన్న కొర్పోలులో సాగిన యాత్ర
- వచ్చే వేసవిలో వట్టివాగుపై బ్రిడ్జి నిర్మిస్తాం..
- కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు
- సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి

పొలిటికల్ ఆలోచన లేదు..

- ప్రజల ఆశీస్సులతో సాధారణ జీవితం
- దండకారణ్య జీవితం ఊహించుకోలేను
- గతంలో మాదిరి ప్రభుత్వం కాదు..
- మాజీ మావోయిస్టు అనిత అలియాస్ రజిత - 11లో

టెక్స్‌టైల్ పార్కుకు భూములు అనుకూలం

- ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నది..
- దక్షిణ కొరియాబృందం - 16లో

టమాట ధమాల్..!

- రోజు రోజుకూ తగ్గుతున్న ధరలు
- కిలోకు పది రూపాయలే..
- పెట్టెకు రూ.80 నుంచి రూ.100
- కూలి ఖర్చులు రాని పరిస్థితి
- కష్టాల్లో రైతులు



నాగుర్లపల్లిలో రైతులు సాగు చేసిన టమాట పంట

నర్సంపేట రూరల్ : టమాట రైతులు కష్టాల్లో పడ్డారు. మార్కెట్‌లో రోజు రోజుకూ ధరలు తగ్గుతుండటంతో ఆందోళనకు గురవుతున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బోరుబావులపై ఆధారపడి కూరగాయలు పండించిన రైతులకు కష్టాలు తప్పడం లేదు. వానకాలంలో వేసిన వరి, మొక్కజొన్న, పసుపు, మిర్చి పంటలు ప్రకృతి వైపరీత్యాలతో దెబ్బతిని ఆశించిన దిగుబడి రాలేదు. దీంతో ఈసారి అన్నదాతలు ఆ పంటలకు స్వస్తిచెప్పి కేవలం కూరగాయల పంటలపైనే ఆధారపడినా నిరాశే ఎదురవుతోంది. మార్కెట్‌లో కూరగాయల ధరలు విపరీతంగా పడిపోవడమే ఇందుకు ప్రధాన కారణం. టమాటకు గత ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌లో ఉన్న ధరలకు, ప్రస్తుతం ఉన్న ధరలకు పొంతన లేని పరిస్థితి నెలకొంది. గత ఆగస్టులో టమాట పెట్టె (25కిలోలు) ధర రూ.1200 నుంచి రూ.1700ల వరకు ధర పలికింది. ప్రస్తుతం రూ.80 నుంచి రూ.100 మాత్రమే పలుకుతున్నది. ఈ ధర కూడా రోజు రోజుకూ తగ్గే పరిస్థితులు కన్పిస్తున్నాయి. సాధారణంగా చలికాలంలో టమాట ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. నవంబర్ నుంచి ఫిబ్రవరి నెల వరకు టమాటాకు సీజన్. చలి పెరుగుతున్న కొద్దీ టమాట దిగుబడి ఎక్కువగా ఉంటుంది. దీనికి అనుగుణంగా మార్కెట్‌లో ధరలు అనుకూలంగా ఉంటే రైతులకు లాభం కలుగుతుంది. కానీ, టమాట ధరలు పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

జూలైలో రూ.1700..

గత జూలై నెలలో పెట్టె ధర రూ.1500నుంచి రూ.1700, ఆగస్టులో పెట్టె ధర రూ. 1200నుంచి రూ.1700,సెప్టెంబర్‌లో రూ.850 నుంచి రూ. 1000, అక్టోబర్‌లో రూ.500 నుంచి 850, నవంబర్‌లో రూ.450 నుంచి రూ.500, డిసెంబర్ మొదటి, రెండు వారాల్లో పెట్టె ధర రూ. 150 నుంచి రూ. 200లుండగా, ప్రస్తుతం పెట్టె ధర రూ. 80 నుంచి రూ100కు పడిపోయింది. నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి గ్రామానికి చెందిన వీర స్వరూప,రమేశ్ దంపతులు, పంబాల రాజమ్మ–సాంబయ్య, వీర నర్సయ్య, జవ్వాజి రాజు, వీర సురేశ్, మాధన్నపేటకు చెందిన ఆకుల కొంరమ్మ, జెనిగెల కుమారస్వామి, జవ్వాజి శ్రీను, సోమర్తి గోవర్ధన్, ఉడ్గుల రాజుతోపాటు కమ్మపల్లి, దాసరిపల్లి, చంద్రయ్యపల్లి, బాంజీపేట, ఇటుకాలపల్లి, ముత్తోజిపేట, రాజుపేట, మహేశ్వరం, లక్నెపల్లి గ్రామాల్లోని పలువురు రైతులు కూరగాయల పంటలు విరివిరిగా సాగు చేశారు. టమాటకు ప్రస్తుతం ఉన్న ధరతో కూలీ డబ్బులు కూడా రాని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. కొంద రు రైతులు కూలీలకు బదులు ఆ కుటుంబ సభ్యులే కూలీలుగా మారి టమాటలను తెంపి స్థానిక మార్కెట్లకు తరలిస్తున్నారు. అక్కడ గిట్టుబాటు ధర లేక కూలీ కూడా గిట్టని పరిస్థితి నెలకొంది. సాధారణంగా వేసవి కాలానికి ముందు ధరలు విపరీతంగా పెరిగేవని, ఈ సారి అందుకు భిన్నంగా ధరలు తగ్గడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పడిపోవడంతో పంట చేల నుంచి మార్కెట్‌కు తెచ్చినందుకు రవాణా ఖర్చులు కూడా మిగలని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఈసారి ఎన్నడూ లేనివిధంగా రైతులు టమాటను ఎక్కువగా పండించారు. మార్కెట్లకు టమాట ఎక్కువ రావడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం పలు గ్రామాల్లో ప్రజలు టమాట పచ్చళ్లు పెడుతున్నారు. పచ్చడికి ఎక్కువ టమాట అవసరం ఉంటుంది. మార్కెట్‌లో గిట్టుబాటు ధరలు ఉంటే లాభాలు వచ్చేవని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ టమాటకు ధర తగ్గడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారు.

రూ.800కు అమ్మిన..

వీర స్వరూప, మహిళా రైతు, నాగుర్లపల్లి



అక్టోబర్ నెలలో పెట్టె టమాటను రూ.800కు అమ్మిన. అదే టమాటను ఇప్పుడు రూ.80 నుంచి రూ.100కు అమ్ముతున్నా. ఎకరంన్నరలో గతంలో మొక్కజొన్న పంట సాగుచేయగా అనుకున్న దిగుబడి రాలేదు. మళ్ల ఏ పంటలు సాగు చేయలేదు. కూరగాయల పంటలపైన ఆధారపడ్డాం. ఇటువంటి పరిస్థితుల్లో ధరలు విపరీతంగా తగ్గడం బాధాకరం.

కొనేవారు కరువయ్యారు

వీర రమేశ్, రైతు మాధన్నపేట



మార్కెట్‌లో టమాటకు ధర లేక పోవడంతో కొనేవారు కరువయ్యారు. ప్రస్తుతం పెట్టిన పెట్టుబడులు దక్క ని పరిస్థితి నెలకొంది. ధరలు లేక చేలల్లో ఉన్న టమాటలు తెంపడం లేదు. మొదటి కాపు ఆగస్టు, సెప్టెంబర్‌లో అందితే లాభాలు బాగా వచ్చేవి. ప్రస్తుతం ధరలు లేక ఇబ్బంది పడుతున్నాం.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ ఎం మల్లారెడ్డి

దొంగనోట్ల ముఠా అరెస్టు

- హన్మకొండ నుంచి రవాణా..
- పోలీసుల స్పెషల్ ఆపరేషన్
- రెండు కార్లు, నోట్ల తయారీ కాగితాలు, స్కానర్, ప్రింటర్ సీజ్
- ముగ్గురు నిందితులకు రిమాండ్

జనగామ టౌన్ : పట్టణంలో దొంగనోట్ల ముఠా గుట్టురట్టయింది. ముగ్గురు సభ్యులు గల ముఠాను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెస్ట్‌జోన్ డీసీపీ ఎం మల్లారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జనగామ ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. గతనెల 28న జిల్లా కేంద్రంలోని భవాని బ్యాంగిల్ స్టోర్ ఎదుట కారులో దిగిన మహిళ షాపింగ్ చేసింది. ఆ మహిళ వాటర్ క్యాన్, బండలు తుడిచే కర్ర, బట్టల బ్రష్‌ను కొనుగోలు చేసింది. వీటికి బిల్లు రూ.270కాగా అందుకు నకిలీ రూ.2వేలు నోటు ఇచ్చి మిగిలిన చిల్లర డబ్బులు రూ.1,730ని తీసుకెళ్లింది. అనంతరం దుకాణా యజమాని భానుచందర్ ఆ రెండు వేల నోటు నకిలీదని అనుమానించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఈ మేరకు డీసీపీ ఎం మల్లారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కంగన్‌హాల్ ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలించి ఆ మహిళను నిందితురాలిగా గుర్తించి దుకాణం వద్దకు వచ్చిన కారు నెంబర్‌తో వారిని గుర్తించారు.

పోలీసుల స్పెషల్ ఆపరేషన్‌లో..

వరంగల్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాలమేరకు డీసీపీ ఎం మల్లారెడ్డి ఆ నోటు ఆధారం గా తీసుకొని ముఠా వ్యవహారాన్ని బట్టబయలు చేశారు. సీసీ ఫుటేజ్‌లో నమోదైన మహిళ వినియోగించిన కారు వివరాల ఆధారంగా ఒక ప్ర త్యేక టీంగా జనగామటౌన్ ఎస్సై రవీందర్, క్రైం కానిస్టేబుల్ కృష్ణను జనగామ ఏసీపీ పర్యవేక్షణలో నియమించారు. ఈ టీం సభ్యులు నిందితుల ఫో న్‌నంబర్ల ఆధారంగా హన్మకొండలోని కొత్తూర్ జెండాలో మూడు రోజులు మాటువేసి వారి కదలికలను గమనించి అదుపులోకి తీసుకున్నారు.

హన్మకొండ నుంచి ఇతర జిల్లాలకు రవాణా..

వరంగల్ అర్బన్ జిల్లాలోని హన్మకొండ కొత్తూర్ జెండాను కేంద్రంగా చేసుకున్న ఓ ముఠా జనగామకు నకిలీ నోట్లు రవాణా చేస్తోంది. కొత్తూర్‌జెండాలో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్న నిందితులు ఓ ప్రింటర్, స్కానర్, తెల్ల కాగితాలతో రెండువేల నోట్ల తయారీకి పాల్పడుతున్నట్లు గుర్తించారు. అక్కడ తయారు చేసిన నకిలీ నోట్లను రెండు కార్లను ఉపయోగిస్తూ హూజురాబాద్, జమ్మికుంట, హన్మకొండ, సిద్దిపేట, హూస్నాబాద్, నర్సంపేట, పరకాల జనగామ, వరంగల్ జిల్లాలో కారులో వారే స్వంతంగా రవాణా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ ముఠా అరు నెలలుగా అక్కడ నకిలీ దందాకు పాల్పడుతూ, సాధారణ అమాయకులైన వ్యక్తుల వద్ద నకిలీ నోట్లనుఇచ్చి వంద, రెండు వందల సరుకులు కొనుగోలు చేసి మిగతా నగదును వైట్ మనీగా పొందుతున్నట్లు విచారణలో తేలింది. ఈ దొంగ నోట్లతో వైట్ మనీగా మార్చిన నగదు లక్ష రూపాయలు చెల్లించి ఒక కారును కొనుగోలు చేశారు. అంతేగాకుండా ఇలా నకిలీ దందాకు పాల్పడుతూ రూ.7లక్షలకు పైగా సంపాదించారని, అందులో రూ.లక్ష బ్యాంక్‌లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ముగ్గురు నిందితుల రిమాండ్..

నిందితుల నుంచి రెండు కార్లు, ల్యాండ్ రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించే తెల్ల కాగితాలు, స్కానర్, హె చ్‌పీ ప్రింటర్, 5సెల్‌ఫోన్లు సీజ్‌చేసి పట్టుబడిన 2052 నకిలీ దొంగనోట్లు, (ఒక లక్ష నాలుగు వే లు), రెండు ఒరిజినల్ 2వేల నోట్లు, సుమారు పదివేల పైచిలుకు నగదును సీజ్ చేశారు. నేరానికి పాల్పడిన నిందితులు బెజవాడ రాజీవ్ (మిర్యాలగూడ నల్లగొండ జిల్లా), ఎండీ చాందినీ, ఎండీ షఫీ (తొర్రూర్, మహబూబాబాద్ జిల్లా)పై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదుచేసి కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా డీసీపీ మల్లారెడ్డి మాట్లాడారు. ప్రతీ ఒక్కరు వ్యాపార స్థలాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఉండడం వల్లే దొంగ నోట్ల ముఠాను పట్టుకోవడం సాధ్యమైనట్లు ఆయన తెలిపారు. అలాగే నోట్ల విషయంలో జాగ్రత్తలు వహిస్తూ వ్యాపారాలు చేసుకోవాలని కోరారు. దొంగ నోటును గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసిన భానుచందర్‌ను డీసీపీ అభినందించారు. ఈ సమావేశంలో జనగామ ఏసీపీ వీ బాపురెడ్డి, టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్సై రవీందర్ ఉన్నారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలు

సెల్‌ఫోన్ బ్యాటరీ పేలి
ఏడుగురికి గాయాలు

కేసముద్రం రూరల్ : సెల్‌ఫోన్ బ్యాటరీ పేలి ఏడుగురికి గాయాలైన ఘటన గురువారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని అన్నారం శివారు ధర్మారంతండాలో చోటుచేసుకుంది. తండావాసుల కథనం ప్రకారం.. చలితీవ్రంగా ఉండడంతో తండాలోని గుగులోత్ రమేశ్ ఇంటి వద్ద ఉన్న కొందరు చెత్తతో చలిమంట కాచుకుంటున్నారు. మంట చుట్టూ రమేశ్, హచ్చి, శరణ్, గుగులోత్ ప్రకాశ్, బానోత్ బద్రీ, కైకా, దీపిక కూర్చున్నారు. ఈ క్రమంలో మంటలోంచి పేలుడు శబ్దం వచ్చి చుట్టూ ఉన్నవారికి సీసంలాంటి పదార్థం తగిలింది. దీంతో రమేశ్, హచ్చి, శరణ్‌కు తీవ్రగాయాలు కాగా, మిగిలిన వారికి స్వల్ప గాయాలైనట్లు తండావాసులు తెలిపారు. పేలిన పదార్థాన్ని సెల్‌ఫోన్ బ్యాటరీగా గుర్తించారు.



సెల్‌ఫోన్ బ్యాటరీ పేలి గాయపడిన తండావాసులు

జయముఖిలో సర్టిఫికేషన్ కోర్సుపై శిక్షణ

చెన్నారావుపేట: మగ్ధుంపురం గ్రామంలోని జయముఖి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సర్టిఫికేషన్ కోర్సుపై విద్యార్థులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. తెలంగాణ అకాడమీ ఫర్ డెవలప్‌మెంట్ టాస్క్ సహకారంతో కళాశాలలో కంప్యూటర్ సైన్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు 'సేల్స్ ఫోర్స్ ఎషెన్షియల్ ఫర్ బిజినెస్ స్పెషలిస్ట్' అనే కోర్సుపై ఐదు రోజల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రెయినర్స్ భవేశ్ కుమార్‌జ్యా, ఫియూష్ మాట్లాడుతూ..శిక్షణ ద్వారా విద్యార్థులు అమెజాన్, ఫ్లిప్‌కాట్, బ్యాంక్ తదితర రంగాల్లో ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల సంయుక్త కార్యదర్శి టీవీఆర్‌ఎన్ రెడ్డి, డైరెక్టర్ రంగయ్య, ప్రిన్సిపాల్ లోక్‌నాథ్‌రావు, టీపీవో శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



శిక్షణ లో పాల్గొన్న విద్యార్థులు

సబ్ పోస్టాఫీస్ ఎదుట పింఛన్‌దారుల ఆందోళ న



తపాలా కార్యాలయం ఎదుట ఆందోళ న చేస్తున్న పింఛన్‌దారులు

నర్సంపేట రూరల్ : మండలంలోని ముత్తోజిపేట సబ్ పోస్టాఫీస్ ఎదుట గురువారం పలు గ్రామాలకు చెందిన ఆసరా పింఛన్‌దారులు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్లితే.. మండలంలోని ముత్తోజిపేట గ్రామంతోపాటు కమలాపురం, చుట్టు పక్కల తండాల ప్రజల సౌకర్యార్థం గతంలో సబ్‌పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశారు. కాగా, కొన్ని నెలలుగా పోస్టుమ్యాన్ పింఛన్ డబ్బులు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని లబ్ధిదారులు ఆరోపించారు. రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నాడని, అమర్యాదగా ప్రవర్తిస్తున్నాడని వారు వాపోయారు. ఈ క్రమంలో పలువురు పింఛన్‌దారులు పోస్ట్‌మ్యాన్ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ గురువారం గంటపాటు తపాలాకార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. చివరకు పలువురు ప్రజాప్రతినిధుల జోక్యంతో సమస్య సద్దుమణిగింది.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి మంత్రి ఈటల శంకుస్థాపన

కమలాపూర్: మండలంలోని కమలాపూర్, గూడూరు గ్రామాల్లో చేపట్ట నున్న రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఆర్థిక, పౌరసర ఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ గురువారం శంకుస్థాపన చేశారు. భూ మిపూజ నిర్వహించారు. కమలాపూర్‌లో 350 ఇళ్లను, గూడూరులో 50 డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించనున్నారు. ఆయన వెంట కలెక్టర్ ఆమ్రపాలి, ఆర్డీవో వెంకారెడ్డి, ఎంపీపీ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ నవీన్‌కుమార్, వైస్ఎంపీపీ దశరథం, సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, సర్పంచ్‌లు సమ్మ య్య, విజయ, తహసీల్దార్ సత్యనారాయణయాదవ్, పలు గ్రామాల స ర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న పల్లెపాడు దామోదర్

రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దు

సర్వోదయ కార్యదర్శి దామోదర్

గీసుగొండ, జనవరి 04 : రైతులు ఆత్మహత్యలకు పాల్పడి తమ కు టుంబాలను అనాథలు చేయొద్దని సర్వోదయ సంస్థ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ అన్నారు. మండలంలోని మనుగొండ గ్రామంలో గురు వారం ఆత్మహత్యలు చేసుకున్న 20 కుటుంబాలకు రూ.35వేల సర్వో దయ సంస్థ ఆధ్వర్యంలో వడ్డీ లేని రుణాలను అందించారు. ఈ సంద ర్భంగా జక్కు మురళి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ మహిళలకు ఆర్థిక, వ్యక్తిగత చేయూతను అందిం చాలనే ఉద్దేశంతో రుణాలను అందించినట్లు తెలిపారు. రైతులు నకిలీ విత్తనాలు, ఎరువులను వాడి మోసపోవద్దని అన్నారు. రైతులు వర్షాధార పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ ఎడాది రైతులకు పంట నష్టం తీవ్ర స్థాయిలో ఉందని తెలిపారు. రైతులు ఆధైర్యపడకూ డదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిచరణ్, ఎంపీపీ ముంత కళావతి, ఎంపీటీసీ రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు పోలీసు ధర్మారావు, నాయకులు రాజయ్య, రాజుకుమార్, సర్వోదయ సిబ్బంది అక్తర్, రవీందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లింగంపల్లి కిషన్‌రావు

వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత

ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు

సుబేదారి, జనవరి04: వ్యవసాయరంగ అభివృద్ధికి సీఎం కేసీఆర్ అ త్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, పంటరుణాల మాఫీ, 24గంటల కరెంట్ సరఫరానే అందుకు నిదర్శమని ఆగ్రోస్ చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు కొనియాడారు. ఆగ్రోస్ రైతు మిత్రుల రాష్ట్రస్థాయి సమావేశాన్ని హన్మకొండ సుబేదారి-వడ్డేపల్లి క్రాస్‌రోడ్డులోని ఆగ్రోస్ కార్యాలయంలో గురు వారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌శర్మ అధ్యక్షతన సాగిన ఈ సమా వేశంలో కిషన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సీఎం కేసీఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని అన్నారు. ఇజ్రాయెల్ దేశంలోని ఆధునిక యంత్రపరికరాలను రాష్ట్రంలోని రైతులకు సబ్సిడీపై అందజేస్తున్నామని అన్నారు. ఉమ్మడి పాలకులు ఆగ్రోస్ రైతు సేవాకేంద్రాలను చిన్నాభిన్నం చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అన్నిరకాల విత్తనాలు, ఎరువులు, పనిముట్లు ఆగ్రోస్ రైతు సేవాకేంద్రాల ద్వారానే కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుని వాటిని ఆదాయ వనరులగా తీర్చిదిద్దుతోంద ని కొనియాడారు. వ్యాపార దృక్పథమేకాకుండా సేవా దృక్పథంతో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అన్ని విధా లుగా అండగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ వ్యవశాయశాఖ జా యింట్‌డైరెక్టర్ ఉషారాణి మాట్లాడుతూ గతంలో ఆగ్రోస్ రైతు సేవా కేం ద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి పంట ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సమావేశంలో ఆగ్రోస్ రైతుసేవా సంస్థ ప్రత్యేకాధికారి విద్యావతి, హార్టికల్చర్ జిల్లా ఆఫీసర్ సు నీత, వివిధ జిల్లాల ఆగ్రోస్ రైతుసేవాకేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకులు

కలెక్టర్ ఆదేశాలతో.. రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరా కట్

నెక్కొండ, జనవరి 04 : గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణా నికి గానూ గ్రామస్తులు ముందుకు రాకపోవడంతో మండలంలోని పని కర, నెక్కొండ తండాల్లో గురువారం సాయంత్రం నుంచి విద్యుత్ సర ఫరాను నిలిపివేశారు. ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గానూ వ్యక్తి గత మరుగుదొడ్లు నిర్మించు కోవాలని ఆయా గ్రామాల లబ్ధిదారులకు అవగాహన కల్పించినప్పటికీ పట్టించుకోకపోవడంతో రెండు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలి పారు. దీంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు ఏడీఏ నాగరాజు తెలి పారు.

రైల్వేశాఖ మంత్రికి ఎంపీ సీతారాంనాయక్ వినతి

నెక్కొండ : నెక్కొండ రైల్వే స్టేషన్‌లో ఇంటర్‌సిటీ ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని కోరుతూ మ హబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ సీ తారాంనా యక్ కేంద్ర రై ల్వేశాఖ మంత్రి పీయూష్ గోయ ల్‌కు వినతిపత్రం అందిం చినట్లు గురువా రం తెలి పారు. మహబూబాబాద్ పార్లమెంట్ ని యోజక వర్గ పరిధిలోని నె క్కొండ, డోర్నకల్ రైల్వే స్టే షన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల హా ల్టింగ్‌లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు ప డుతున్నట్లు తెలిపారు. నెక్కొండ రైల్వేస్టే షన్‌లో ఇం టర్ సిటీ, డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో కొల్లాపూర్ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ ఇవ్వాలని విన తిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. మంత్రి గోయల్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు. ఆయనతో పాటు వరంగల్ ఎంపీ పసునూరి ద యాకర్, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.




ఢిల్లీలో రైల్వే మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ సీతారాంనాయక్ ఇతర ఎంపీలు

ఘనంగా రామానుజ శోభాయాత్ర

వైభవంగా పాదుకాపట్టాభిషేకం

నర్సంపేట,నమస్తేతెలంగాణ: నర్సంపేటలో రామానుజస్వామిజీ శోభాయాత్ర ఘనంగా జరి గింది. పట్టణంలోని ప్రధాన వీధుల నుంచి శోభా యాత్ర కొనసాగింది. నర్సంపేటలోని వాసవి కల్యా ణమండపంలో రామానుజ పాదుకా పట్టాభిషేకం గురువారం దేవానాథ్ జీయర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పది రోజులుగా నర్సం పేట డివిజన్‌లోని ప్రధాన ఆలయాలన్నీ తిరుగుతూ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం రామానుజ సహ స్రాబ్ది కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని పురవీధులలో ఆనందోత్సా హాల మధ్య భక్తులు ఆడిపాడారు. కోలాటాలు, పాటలతో ఈ శోభాయాత్ర వైభవంగా సాగింది. నర్సంపేట చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం వాసవి కల్యాణ మండపంలో పాదుకా పట్టాభిషేక కార్యక్రమం ఉత్సా హంగా నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి,డాక్టర్ నందకిషోర్,కృష్ణారావు,రామారావు పాల్గొన్నారు.



పట్టణంలో కోలాటాలు చేస్తూ ర్యాలీ తీస్తున్న భక్తులు



భక్తులను ఆశీర్వదిస్తున్న స్వామీజీ

అధికారులు.. జర పట్టించుకోండి..!

- **ఇప్పలతండాలో నిరుపయోగంగా చేతిపంపు**
- **నెలల తరబడి రిపేర్‌కు నోచుకోని వైనం**
- **నీటి కోసం ఇబ్బందులు పడుతున్న స్థానికులు**

నర్సంపేట రూరల్, జనవరి 04 : నెలల తరబడి చేతి పంపు మరమ్మతుకు రావడంతో గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని ఇటుకాలపల్లి శివారు ఇప్పలతండాలో 450 జనాభా ఉంది. గ్రామస్తులందరికీ కలిపి మొత్తం రెండు చేతిపంపులు ఉండగా ఆరునెలలుగా ఒక చేతిపంపు పనిచేయడం లేదు. దీంతో నీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి దానికి మరమ్మతు చేయడం లేదు. ఈ విషయమై పలుమార్లు గ్రామస్తులు పంచాయతీ పాలకులు, అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి కోసం రెండున్నర కిలోమీటర్లు దాటి వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి తీసుకొచ్చుకుంటున్నామని చెబుతున్నారు. ఉన్న చేతి పంపులను బాగుచేయకుండా అధికారులు, పంచాయితీ పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపిస్తున్నారు. తక్షణమే దాన్ని బాగుచేసి నీటిని అందించాలని కోరుతున్నారు.


తండాలో నిరుపయోగంగా ఉన్న చేతిపంపు


బంధంపల్లిలో శ్మశానవాటిక పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం


దుగ్గొండి, జనవరి04 : మండలంలోని పలు గ్రామాల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గురువారం అభివృద్ధి పనులను ప్రారంభించారు. భందంపల్లి గ్రామంలో రూ.10.50లక్షలతో శ్మశానవాటిక పనులు, చాపలబండలో రూ. 10లక్షలతో సీసీ రోడ్లు పనులను స్థానిక అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా భందంపల్లిలోని యువజన సంఘాల సభ్యులు గ్రామంలో అంబేద్కర్ భవనం, చర్చి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చారు. దీంతో దొంతి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుంటి పల్లవి, ఎల్ భాస్కర్. సర్పంచ్ పోరెడ్డి సుభద్రలక్ష్మారెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గురిజాలలో..

చెన్నారావుపేట : మండలంలోని గురిజాల గ్రామంలోని శ్మశాన వాటికలో రూ.10లక్షలతో క్రిమిటోరియం, గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులతోపాటు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రూ.4లక్షలతో మరుగుదొడ్లు, మూత్రశాలల పనులను, రూ.2లక్షలతో నూతనంగా నిర్మించిన వంటగదిని జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్క అశోక్, సర్పంచ్ గుగులోతు ఎల్లయ్య, ఎంపీటీసీ గుగులోతు భరత్, సొసైటీ చైర్మన్ బండారి సాంబయ్య, నాయకులు గుర్రం అచ్చయ్య, బండారి సంతోష్, గజ్జి రాజు, అల్లి రాజ్‌కుమార్, డక్క శ్రీనివాస్, కర్ణాటి పార్వతమ్మ, మడిపెద్ది రాములు, గాదె సాంబయ్య, నామాల రామయ్య, గడ్డం శ్రీనివాస్ పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్ మామీండ్ల వీరయ్యపల్లి గ్రామ కమిటీ ఎన్నిక


సాంబయ్య అధ్యక్షుడు


మాధవ్ ప్రధాన కార్యదర్శి

నల్లబెల్లి, జనవరి 04 : మామీండ్ల వీరయ్యపల్లి టీఆర్‌ఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎరుకల శంకర్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముత్యాల సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా మామీండ్ల అమరేందర్, కార్యదర్శిగా ఏడాకుల మాధవ్, కోశాధికారిగా ముస్కు బుచ్చిరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎరుకల శంకర్, గాదే జనార్దన్‌రెడ్డి, ఊరటి అమరేందర్, గోనే జువాకర్, ముత్యాల బాబు, కక్కెర్ల అశోక్, అంబాల సదయ్య, ముస్కు సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నేడు రెడ్డి సంఘం మండల మహాసభ'

నల్లబెల్లి, జనవరి 4 : మండల రెడ్డి సంక్షేమ సంఘం మూడో మహాసభను మండల కేంద్రంలోని యామిని రైస్ మిల్లులో శుక్రవారం నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు చెలమండ్ల జైపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సభలో భవిష్యత్ ప్రణాళికపై చర్చతోపాటు నూతన మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 300 మంది రెడ్డి సంఘం సభ్యులు సకాలంలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

'దళితులమంతా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం'

నల్లబెల్లి, జనవరి 04 : ఎన్నో ఏళ్లుగా దళితుల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న బొమ్మల కట్టయ్య, రాజారపు ప్రతాప్‌ను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం వారిని మైనార్టీ కమిటీ సభ్యులుగా నియమించడం హర్షణీయమని దళిత విద్యావంతుల వేదిక జిల్లా నాయకుడు బట్టు సాంబయ్య, అణగారిన వర్గాల జిల్లా అధ్యక్షుడు పర్కి కోర్నేల్ అన్నారు. గురువారం నర్సంపేటలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దళితులను పూర్తిగా విస్మరించాయని ఆరోపించారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ సమన్యాయం చేయాలనే సంకల్పంతో మైనార్టీ కమిటీ సభ్యులుగా దళితులను నియమించారన్నారు. తెలంగాణలో దళితులకు సుముచిత స్థానం కల్పించినందుకు దళితులంతా ప్రభుత్వానికి విధేయత ప్రకటించాలని పిలుపునిచ్చారు.

ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

నర్సంపేట రూరల్, జనవరి 04 : మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఈవోపీఆర్డీ వీరేశం కోరారు. గురువారం మండలంలోని ముత్తోజిపేట గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం వీరేశం మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థిక చేయూతనందిస్తోందన్నారు. దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మండ మహేందర్, ఎంపీటీసీ తాళ్లపెల్లి లావణ్య, పంచాయతీ కార్యదర్శి అనితారెడ్డి, వీవో సంఘం సభ్యులు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.


మరుగుదొడ్ల పనులను పరిశీలిస్తున్న అధికారులు

'పీహెచ్‌సీలను సద్వినియోగం చేసుకోవాలి'

ఖానాపురం, జనవరి 04: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి విపిన్‌కుమార్ సూచించారు. అశోక్‌నగర్ గ్రామానికి చెందిన గడ్డం మౌనిక పురిటి నొప్పులతో గురువారం స్థానిక పీహెచ్‌సీకి రాగా వైద్యులు సాధారణ ప్రసవం చేశారు. ప్రస్తుతం తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా మౌనికకు కేసీఆర్ కిట్ అందజేశారు. అనంతరం విపిన్ కుమార్ మాట్లాడుతూ పీహెచ్‌సీలో ఈ నెలలో ఇది రెండో సాధారణ ప్రసవమని చెప్పారు. ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నందున గర్భిణులు ప్రైవేట్ దవాఖానలకు వెళ్లకుండా పీహెచ్‌సీ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రేమలత, విరజ, కనకలక్ష్మి, రజిని, పద్మ, విజయ, విజయరాణి, భాస్కర్, సుజాత, బీబీ పాల్గొన్నారు.


లబ్ధిదారుకు కేసీఆర్ కిట్‌ను అందజేస్తున్న వైద్యసిబ్బంది

ఘనంగా రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు

నర్సంపేట, నమస్తేతెలంగాణ : టీఆర్‌ఎస్ యూకే ఎన్ఆర్ఐ సెల్, రాష్ట్ర అధికార ప్రతినిధి శానబోయిన రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగాం జరిగాయి. నర్సంపేటలోని అనాథశ్రమంలో ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ అభివృద్ధికి రూ.15 వేలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు కల్లెపెల్లి సురేశ్, సత్యం, అవునూరి రవి, సుభాష్, భిక్షపతి, సిద్ద ఉపేందర్, నాగరాజు, కుమార్, శ్రీను, రవి, రాజు, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

నల్లబెల్లి : శానబోయిన రాజ్‌కుమార్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలంగాణ ఆటో యూనియన్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండ మహేందర్ స్వామి, రాజు, రమేశ్, సత్యం, బాబు, రాజు, వీరేశ్ పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి, దుగ్గొండి గ్రామాల్లో రాజ్‌కుమార్ జన్మదిన వేడుకలను టీఆర్‌ఎస్‌వీ నాయకులు ఘనంగా నిర్వహించారు. దుగ్గొండిలో సర్పంచ్ ఆరెల్లి చందనానరేందర్ కేక్ కట్‌చేసి వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్‌వీ జిల్లా కార్యదర్శి మోడెం విద్యాసాగర్, జాగృతి అధ్యక్షుడు తడిగొప్పుల మల్లేశ్, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సుధాకర్, పాలడుగుల శివ, పొగాకు బాలకృష్ణ, అంభీరు రమేశ్, ఆనంద్, శ్రీనివాస్, రాజేందర్, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


నర్సంపేట : అనాథాశ్రమంలో వేడుక చేసుకుంటున్న రాజ్‌కుమార్

7న 'సిద్ధార్థ'లో ముగ్గుల పోటీలు


మాట్లాడుతున్న కంది గోపాల్‌రెడ్డి

చెన్నారావుపేట, జనవరి 04 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలకేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్‌లో ఈ నెల 7న మండల స్థాయి ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి గురువారం తెలిపారు. ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. విజేతలకు మొదటి బహుమతి రూ.2వేల విలువ చేసే చీర, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.1,116 విలువ చేసే చీర, షీల్డ్, తృతీయ రూ.750 విలువ చేసే చీర, షీల్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే, కన్సోలేషన్ బహుమతులుగా ఐదుగురికి రూ.500 విలువ చేసే చీరలను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగలవారు 9908842834 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ర్యాలీ

చెన్నారావుపేట, జనవరి04 : మండలంలోని లింగగిరి, మగ్ధుంపురం గ్రామాల్లో సిద్ధార్థ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మద్యపాన నిషేధం, హరితహారం, ప్లాస్టిక్ వాడకాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు నిర్వహించారు. అలాగే, మగ్ధుంపురంలో మరుగుదొడ్ల నిర్మాణాల కోసం గుంతలను తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. లింగగిరిలోని శ్రీ చెన్నకేశవ ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ జ్యోతి, కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు బొమ్మనపెల్లి గణేష్, కోన్‌రెడ్డి అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అంగోతు కాంతమ్మ, బాలు, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, ఉపసర్పంచ్ మల్లం సాగర్, పెండ్యాల సదానందం, ప్రోగ్రాం ఆఫీసర్లు పెండెం రాజేశ్, అశోక్, అధ్యాపకులు మహ్మద్ నిజామొద్దీన్, కాసుల రామ్మోహన్ చారి, కొంకాల గౌతమ్, ఆడెపు చందు, రవి పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి

ముగ్గులు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక

చెన్నారావుపేట, జనవరి04 : సంక్రాంతి ముగ్గులు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జాగృతి హైస్కూల్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పండుగలను కాపాడుకోవాలన్నారు. అనంతరం విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ మంజుల, సత్యనారాయణ, ఈగ అచ్యూత్, ప్రిన్సిపాల్ పీటర్, ఉపాధ్యాయులు రాజు, మహేశ్, దేవి, విజయ, శ్రీలత పాల్గొన్నారు.



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శస్త్ర చికిత్స కోసం వెళ్తున్న వృద్ధులు

కంటి ఆపరేషన్ల కోసం వృద్ధుల తరలింపు

నర్సంపేట,నమస్తేతెలంగాణ : లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నాలుగో విడత కంటి ఆపరేషన్ల కోసం పలువురు వృద్ధులు తరలివెళ్లారు. ఈ మేరకు గురువారం నర్సంపేటలో జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌రెడ్డి అంబులెన్స్‌కు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మూడు విడతలుగా పేదలకు కంటి ఆపరేషన్లు చేయించామన్నారు. నాలుగో విడతగా 12 మందిని వృద్ధులను ఎంపిక చేసి వరంగల్‌కు పంపినట్లు చెప్పారు. ఇప్పటివకు 96 మందికి శస్త్ర చికిత్సలు పూర్తయ్యాయని వివరించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ గుంటి కిషన్, బండి రమేశ్, మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల

సాదాబైనామాలో మండలం సక్సెస్

95 శాతం పూర్తి

వివాదాస్పద భూములే మిగిలినవి

వరంగల్‌రూరల్ ఆర్డీవో మహేందర్‌జీ

సంగెం, జనవరి 04 : ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం సాదాబైనామాలో వివాదాస్పద భూములు మినహా 95 శాతం పూర్తి అయిందని సాదాబైనామాలో మండలం సక్సెస్ అయిందని వరంగల్‌రూరల్ ఆర్డీవో మహేందర్‌జీ అన్నారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ రికార్డుల ప్రక్షాళన రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు. గతంలో రికార్డుల్లో ఉన్న తప్పొప్పులు, పేర్ల, సర్వే నంబర్ల నమోదు వంటి వాటిపై మండలాల్లోని ప్రజలు దరఖాస్తులు ఇచ్చారన్నారు. వాటిని రెవెన్యూ అధికారులు ప్రభుత్వ నిబంధనల గడువు ప్రకారం పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులకు పాసు పుస్తకాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భూ తగాదాలు మూడు రకాలు ఉన్నాయని సివిల్‌కోర్టు పరిధిలోనివి, రెవెన్యూకోర్టు తగాదాలు, వ్యక్తిగత తగాదాలు ఈ మూడింటివి తప్పా మిగతావన్ని పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం అసైన్డ్ (పీఓటీ) ల్యాండ్స్ క్రమబద్ధీకరించేందుకు ఉత్తర్వులు అందాయని అవి ప్రాసెస్‌లో ఉన్నట్లు తెలిపారు. ఇవి సెకండ్ ఫేజ్‌లో చేస్తామన్నారు. అన్నదమ్ముల మధ్య గొడవలు, తల్లిదండ్రులు, కుమారుల మధ్య తగాదాలు వంటివి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ అల్లం రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో మహేందర్‌జీ



రైతులకు 1బీని అందజేస్తున్న తహసీల్దార్ సరిత, సర్పంచ్ శ్రీనివాస్

సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటాం

పూర్తిస్థాయి 1బీ అందజేయడంతో రైతుల ఆనందం

దామెర, జనవరి 04 : సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటామని మండలంలోని కౌకొండ రైతులు అన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన సర్వేలో భాగంగా గురువారం పూర్తిస్థాయి 1బీ పట్టాలను తహసీల్దార్ సరిత రైతులకు అందజేశారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామశివారులో 1176-15 ఎకరాల వ్యవసాయ విస్తీర్ణం ఉండగా 970-29 ఎకరాల్లో రైతులు పట్టాలు కలిగి ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో 751 ఎకరాల-26 గుంటల్లో 399 మంది రైతులు పట్టాలు పొందారని, సాదాబైనామా కింద 165-39 ఎకరాల్లో 140 మంది రైతులకు 1బీలను అధికారులు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 205 ఎకరాల 26 గుంటలను ప్రభుత్వ భూమిగా తేల్చినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ చలవతో గ్రామంలోని భూమి ఉన్న ప్రతి రైతుకు పట్టాలు అందాయన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోల్కొండ ఉమ, సొసైటీ చైర్మన్ సదానందం, కో-ఆప్షన్ మెంబర్ రఫీ, రైతు కన్వీనర్లు ఓదెల భాస్కర్, బోగి రవి, శోభన్‌బాబు, చందర్‌రావు, వీఆర్వో భాస్కర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ గోపు మల్లికార్జున్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఆత్మకూరు : మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో నర్మద, జెడ్పీటీసీ సంజీవరెడ్డి, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీల సమక్షంలో ఎంపీపీ గోపు మల్లికార్జున్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పున్నం సంపత్, జనగాం స్వరూప సాంబయ్య, నాగెల్లి సామెల్, ఎంపీటీసీలు నత్తి తేజాకుమారి, మహేశ్వరి, బిట్ల విజయ, వంచ జయప్రద, అధికారులు పాల్గొన్నారు.



మరుగుదొడ్డిని పరిశీలిస్తున్న అధికారులు

ఓడీఎఫ్ గ్రామంగా లక్ష్మీపురం

పరకాల, నమస్తే తెలంగాణ : మండలంలోని లక్ష్మీపురం గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించినట్లు సర్పంచ్ అశోక్ తెలిపారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తిచేయడంతోపాటు అధికారుల సహకారంతో లక్ష్యాన్ని చేరామన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావుతోపాటు అధికారులు గ్రామంలో పర్యటించి ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించారన్నారు. సంపూర్ణ ఓడీఎఫ్ గ్రామానికి ప్రభుత్వ పరంగా అందే ప్రోత్సాహకాలు అందించాలని ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

నిలదీసిన సర్పంచ్‌లు , ఎంపీటీసీలు

ఆత్మకూరు, జనవరి 04 : అధికారుల తీరుపై మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణాలు ఇప్పించినందుకు గ్రామాల్లో వీవోలు పర్సంటేజీలు తీసుకుంటున్నారని, వ్యవసాయాధికారులు పర్యవేక్షణలేదని, మిషన్‌భగీరథ పనులపై పట్టింపు కొరవడిందని ఆరోపించారు. గురువారం ఎంపీపీ గోపు మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో వారు నిరసన వ్యక్తం చేశారు. పసరగొండ ఎంపీటీసీ బొందమ్మ, సర్పంచ్ గజ్జి సరోజన మాట్లాడుతూ.. వీవోల పర్సంటేజీల్లో ఐకేపీ అధికారుల హస్తముందన్నారు. వసూలు చేస్తున్న విషయం తెలిసినప్పటికీ ఏపీఎంలు పట్టించుకోవడంలేదన్నారు. పసరగొండ గ్రామంలో ఒక మహిళా సంఘానికి చెందిన రూ.15 లక్షల రుణాలు తీసుకున్నారన్నారు. ఇప్పటి వరకు రికవరీ చేయలేదన్నారు. ప్రజాప్రతినిధులకు తెలియ పర్చకుండానే రహస్య సమావేశాలు నిర్వహించడమేంటని నిలదీశారు. గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రాలు నామమాత్రంగా పని చేస్తున్నాయన్నారు. ఎంపీపీ మల్లికార్జున్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా వాటర్ ట్యాంక్‌లు మంజూరైనప్పటికీ వాటిని నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కట్టడం వల్ల కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలల్లోనే వాటర్ ట్యాంక్‌లను నిర్మించడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు కలుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. మిషన్ భగీరథ పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీటీసీ రమేశ్ ఆరోపించారు. గ్రామాల్లో వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. అనంతరం జెడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో నర్మద, మార్కెట్ చైర్మన్ బండి రజనీకుమార్, పీఆర్‌ఏఈ నల్లా సుధాకర్, ఐబీ అధికారి రవీందర్‌రెడ్డి, వైద్యాధికారి కొత్త గట్టు శ్రీనివాస్, గ్రంథాలయ అధికారి అనిత, ఎంపీటీసీలు బిట్ల విజయ, కొరె రమేశ్, గండు సుదర్శన్, మహేశ్వరి, వంచ జయప్రద, సర్పంచులు పున్నం సంపత్, దాడి మల్లయ్య, నాగెల్లి సామేల్,బూర సారంగపాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి

టీఆర్‌ఎస్వీ, జాగృతి , చల్లా యూత్ కార్యవర్గాల ఏర్పాటు

పరకాల, నమస్తే తెలంగాణ : మండలంలోని నార్లాపూర్, వెంకటేశ్వర్లపల్లి, పులిగిల్ల గ్రామాల్లో టీఆర్‌ఎస్వీ, జాగృతి, చల్లాయూత్ విభాగం (టీఆర్‌ఎస్‌వీ) కార్యవర్గాలను ఏర్పాటు చేసినట్లు టీఆర్‌ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి తెలిపారు. నార్లాపూర్ గ్రామ టీఆర్‌ఎస్వీ అధ్యక్షుడిగా చేపూరి వంశీ, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, చల్లా యూత్ అధ్యక్షుడిగా అదే గ్రామానికి చెందిన ఈర్ల చందు, ప్రధాన కార్యదర్శిగా బండ నాగరాజును, జాగృతి అధ్యక్షులుగా ఈర్ల రమేశ్, కార్యదర్శిగా బైరగాని అశోక్‌ను నియమించినట్లు ప్రకటించారు. పులిగిల్ల గ్రామ టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడిగా బొల్లె సురేశ్, ప్రధాన కార్యదర్శిగా మధుకర్, ఆ గ్రామ చల్లా యూత్ అధ్యక్షులుగా అల్లెం మహేందర్, ప్రధాన కార్యదర్శిగా బానాల రాజు, జాగృతి అధ్యక్షుడిగా విజేందర్, కార్యదర్శిగా ఇనగాల సదానందం వెంకటేశ్వర్లపల్లి గ్రామ టీఆర్‌ఎస్‌వీ అధ్యక్షుడిగా కడారి కుమార్, ప్రధాన కార్యదర్శిగా మణి, చల్లా యూత్ అధ్యక్షుడిగా అబ్దుల్ రహీం, కార్యదర్శిగా విష్ణువర్ధన్‌రెడ్డి, జాగృతి అధ్యక్షుడిగా పాక రవి, కార్యదర్శిగా ఆకుల నవీన్‌లను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ టీఆర్‌ఎస్ బాధ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పురుగు మందులపై రైతులకు అవగాహన సదస్సు

శాయంపేట, జనవరి 4: మండలంలోని జోగంపల్లి గ్రామంలో గురువారం రైతు అవగాహన సదస్సును నిర్వహించారు. కాట్రాక్టర్ బ్రాండ్ పురుగు మందుల కంపెనీ కాయకల్ప వారు ఆర్గానిక్ మందులపై కౌటం మల్లయ్య పంట పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ జిల్లా మేనేజర్ ఆముదాల భీష్మాచార్యులు, ఏవోశివకుమార్ మాట్లాడుతూ రసాయన ఎరువుల మోతాదును తగ్గించాలన్నారు. ఆర్గానిక్ మందులతో రైతులకు లాభం చేకూరుతుందన్నారు. కాయకల్ప ఆర్గానిక్ మందు వాడిన నారుమడి ఎలాంటి తెగుళ్లు ఆశించకుండా ఆరోగ్యంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150 మంది రైతులు పాల్గొన్నారు. పరకాల ఏరియా ఇన్‌చార్జి లక్ష్మణ్, ప్రశాంత్, సర్దార్‌పాషా, రాజేశ్ పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఆర్డీవో మహేందర్‌జీ

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

సంగెం : ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి ఆర్డీవో మహేందర్‌జీ గురువారం చెక్కు అందజేశారు. వివరాలు మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన మామిడాల బాబుకు చెందిన ఇల్లు గత నెల ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే రూ. 5 వేల చెక్కును రూరల్ ఆర్డీవో మహేందర్‌జీ బాధితుడు బాబుకు అందజేశారు. ప్రభుత్వం ఇస్తున్న డబుల్‌బెడ్‌రూమ్ పథకం గ్రామంలో మంజూరైతే ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ,నాయబ్ తహసీల్దార్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటన

పరకాల, నమస్తే తెలంగాణ : నగరపంచాయతీ పరిధిలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ బృందం పర్యటించింది. ఈ మేరకు నగరపంచాయతీలో స్వచ్ఛతపై అమలవుతున్న కార్యక్రమాలు, పనితీరును పూర్తిస్థాయి సమాచారంతో డాక్యుమెంటేషన్ రూపొందిస్తున్నారు. మొదటి రోజు పట్టణంలో సందర్శించి చేపట్టిన కార్యక్రమాల వారిగా రికార్డులను పరిశీలించారు. బృందం సభ్యులు సునీల్, సీనియర్ అసిస్టెంట్ భరత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్, డాటామేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో డాక్యుమెంటేషన్ రూపొందించినట్లు చెప్పారు. సానిటేషన్, స్వచ్ఛతపై జరుగుతున్న నిత్య పనులపై ఈ డాక్యుమెంటేషన్ తయారుచేశామని నగరపంచాయితీ కమిషనర్ జోనా, స్వచ్ఛభారత్ అధికారి వెంకటరెడ్డి తెలిపారు.



డాక్యుమెంటేషన్ రూపొందిస్తున్న అధికారులు

డీడీలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చెల్లించాలి

నగరపంచాయతీ పరిధిలో గృహాల కొనుగోలు, రిజిస్ట్రేషన్ రుసుమును సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డీడీల రూపంలో చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ జోనా తెలిపారు. ఇప్పటివరకు నగరపంచాయతీలో చెల్లించాల్సి ఉండగా ఇప్పుడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి మారుస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చిందన్నారు. ఆస్తిమార్పిడికి సంబంధించి మొత్తం విలువలో 5 శాతాన్ని మార్కెట్ విలువపై డీడీ రూపంలో చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

దామెర : విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ రూరల్ డివిజన్ అధ్యక్షుడు జన్ను ఆగయ్య కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థల్లో ఉన్న డిసిప్లేనరీ కేసులను పరిష్కరించాలని కోరారు. ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లో సంస్థ డైరీ ఆవిష్కరణకు మంత్రి జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. ప్రతీ ఉద్యోగి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు చెన్నారావుపేటలో జిల్లా కలెక్టర్ పర్యటన

చెన్నారావుపేట : జిల్లా కలెక్టర్ ఆమ్రపాలి చెన్నారావుపేట మండలంలో శుక్రవారం పర్యటించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసన్న గురువారం తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉదయం 9గంటలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల పనుల పై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని అన్నారు. గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, కారోబార్‌లు, ఉపాధిహామీ సిబ్బంది , ఇందిరా క్రాంతి పథం సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, సాక్షరభారత్ సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు. అలాగే లింగగిరి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లను పరిశీలించనున్నట్లు సర్పంచ్ గణేశ్ తెలిపారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోశ్



చెన్నారావుపేట : సమావేశంలో మాట్లాడుతున్న సంతోశ్

చెన్నారావుపేట, జనవరి 04 : విద్యార్థులు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోశ్ అన్నారు. గురువారం మండలంలోని మగ్దుంపురం గ్రామంలో సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకూడదని చదువుతో పాటు సేవ చేసే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, గుడుంబా, నిరక్షరాస్యత నిర్మూలన, మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలను చైతన్యపర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి మహేందర్‌రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో పద్మ, ఏసీడీపీవో విద్యా, రిటైర్డ్ ఎంపీడీవో నాగేశ్వర్‌రావు, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, సర్పంచ్ కోనేరెడ్డి అరుణ, శ్రీనివాస్‌రెడ్డి,ఎంపీటీసీ కాంతమ్మ, కార్యదర్శి నర్సయ్య, సూపర్‌వైజర్ రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, భారతి, భాగ్యలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అశోక్, అధ్యాపకుడు రవికుమార్ పాల్గొన్నారు.



నర్సంపేట: మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్

మోడల్ అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

గ్రామంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోశ్ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్‌లు, చిన్నారులతో ఆయన మాట్లాడారు. చిన్నారులకు ప్రతీ రోజు పౌష్టికాహారాన్ని విధిగా అందించాలని సూచించారు.అలాగే ఆరోగ్యలక్ష్మి పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా విద్యను అందించాలని ఆయన కోరారు.

అనాథాశ్రమంలో ఆకస్మిక తనిఖీ

నర్సంపేట,నమస్తేతెలంగాణ : నర్సంపేటలోని సంజీవని ఆశ్రమాన్ని వరంగల్ రూరల్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సంతోశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట, నిద్రించే గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం పిల్లలతో మాట్లాడారు. అనాథ్రశమం నిర్వహణపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణాధికారి మహేందర్‌రెడ్డి, సీడీపీవో పద్మ, ఆశ్రమం చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు, వినోద, నల్లమల్లయ్య పాల్గొన్నారు.

మనుబోతులగడ్డలో ఎస్టీ రుణాలపై విచారణ

ఖానాపురం : మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి కేటాయించిన ఎస్టీ రుణాలలో అనర్హులను ఎంపిక చేసారనే ఫిర్యాదు మేరకు గురువారం జిల్లా ట్రైబల్ వేల్ఫేర్ ఆఫీసర్ నిర్మల గ్రామంలో విచారణ చేపట్టారు. గత అక్టోబర్‌లో మనుబోతులగడ్డ గ్రామానికి సంబంధించిన ఎస్టీలకు 6 యూనిట్ల రుణాలు మంజూరయ్యాయి. కాగా అదే నెల 11న గ్రామంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపికచేశారు. కొద్ది రోజుల క్రితం గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కలిసి లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని అనర్హులను ఎంపికచేశారని విచారణ చేపట్టి అర్హులను ఎంపిక చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డీటీడబ్ల్యూవో ను విచారణ చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు డీటీడబ్ల్యూవో స్థానిక సర్పంచ్ భూక్య నర్సింహ, ఎంపీడీవో శంకర్, ఈవోపీఆర్డీ రోజారాణితో కలిసి గ్రామంలో విచారణ చేపట్టారు. భూములు ఉన్న వ్యక్తులకు యూనిట్లు మంజూరి చేశారని నిర్ధారించి యూనిట్లను రద్దు చేసారు. అనంతరం మరొకసారి గ్రామసభ నిర్వహించి ధరఖాస్తుదారులందరిని పిలిచి భూమిలేని 5గురు వ్యక్తులను గుర్తించి వారికి యూనిట్లు కేటాయించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు

ఎల్బీ కళాశాలను సందర్శించిన ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్

మట్టెవాడ: వరంగల్ ఎల్బీ కళాశాలను ఎన్‌సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ ఆఫిషియేటింగ్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ శ్రీచరణ్ సందర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఎన్‌సీసీ బీ, ఎన్‌సీసీ సీ సర్టిఫికెట్ కోసం జరుగనున్న పరీక్షల నేపథ్యంలో ఆయన కళాశాలలో ఎగ్జామ్స్ నిర్వాహణ, అనుకూలమైన లే అవుట్, వసతులను పరిశీలించడానికి వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్ రావు తెలిపారు. ఈ పరీక్షలు ఫిబ్రవరి 10, 11 మార్చి 3, 4తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్‌సీసీ కేడెట్ల నుంచి కమాండింగ్ ఆఫీసర్ గౌరవవందనం స్వీకరించారు. ఆయన వెంట ఎన్‌సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ సుబేదార్ మేజర్ యశ్వంత్‌సిగారే, జేసీవో సంజయ్ పర్బానే, హవల్దార్ రోహిత్, విజయ్‌గైక్వాడ్ ఉన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పద్మనాభరావు, లెఫ్టినెంట్ డాక్టర్ ముంజ్రాతి సదానందం, డీ శ్వేత, ఎన్‌సీసీ కేడెట్స్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థి

నర్సంపేట,నమస్తేతెలంగాణ: నర్సంపేటలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాల విద్యార్థిని మౌనిక జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. గురువారం ఆ విద్యార్థినిని నర్సంపేట ఏసీపీ సునీతామోహన్ అభినందించారు. కాకతీయ గ్రాడ్యుయేట్స్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్న మౌనిక గతనెల 29న హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి ఈనెల 7నుంచి 9 వరకు గుజరాత్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థా యి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఏసీపీ ఆ విద్యార్థినికి మెమెంటో, రూ. రెండువేల ఆర్థికసహాయం అందించారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి నర్సంపేట కీర్తిని ప్రపంచ వ్యాప్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, కళాశాల ఏఓ వీరారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థినిని అభినందిస్తున్న ఏసీపీ సునీతామోహన్

ఉదా: $A = \{1, 2, 3, 4\}, n = 3$

A ఉపసమితుల సంఖ్య $= \{\emptyset, \{1\}, \{2\}, \{3\}, \{1, 2\}, \{2, 3\}, \{1, 3\}, \{1, 2, 3\}\}$

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

$A = \{1, 2\}$

ఉపసమితుల సంఖ్య $= \{\emptyset , \{1\}, \{2\},\{1, 2\}\}$

$P(A) = \{\emptyset, \{1\}, \{2\}, \{1, 2\}$,

గమనిక: $n(A) = x$ అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

$n(A) = 2$ అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.



తుల్యసమితులు అన్నిసమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

$A= \{2, 4, 6, 8\}$

$K= \{a, e, i, o, u\}$

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం/ రోస్టర్ రూపం

$N = \{1, 2, 3, 4, ...\}$ – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

$A= \{a, e, i, o, u\}$ – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

$N = \{1, 2, 3, 4, ...\}$

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: $X =\{1,2,3,4,5\}$

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా $3 \in X$ గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా $6 \notin X$ గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. $A= \{x/x \in Z, x^2 < 30\}$



బి. $K= \{x/x \in R, x^2 =1\}$

సి. $R= \{x/x \in N, x+1=2\}$

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

$N =\{1,2,3,4, ...\}$

$Z = \{.......-3, -2, -1, 0, 1, 2, 3, ...\}$

$W = \{0, 1, 2, 3, ...\}$

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. $\{\emptyset\}$ బి. $\{0\}$ సి. Ø   డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. $R= \{x/x \in N, x+2=2\}$

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. $R= \{x/x \in N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం $A = \{f, o, l, w\}$
- జాబితారూపం $B = \{w, o, l, f\}$
- జాబితారూపం $C = \{f,o,w,l\}$

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

$E = \{a, e, i, o, u\}$

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

$E = \{a, e, i, o, u\}, F = \{a, e, i, o, u\}$

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}$ అయితే $n(A) =4$

1. $K = \{1, 2, 2, 3, 3, 4\}$ **అయితే** $n(A) =?$

సమాధానం: $K = \{1, 2, 3, 4\} = n(A) =4$

2. R= {x/x ε mathematics} అయితే $n(A) =8$

ప్రశ్నలు

1. $n(\emptyset) =$

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. $V= \{X/X \in Q, 0<X<2\}$ **అయితే** $n(V) =?$

సమాధానం: $n(V) = \infty$

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. $B = \{X/X \in N, X+4 = 2\}$ **అయితే** $n(B) =$

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

$x+4 = 4$ $N = \{1, 2, 3, ...\}$

$0+4 = 4$ but $0 \notin N$

$n(B) = 0$

2. $C = \{X/X \in W, X+4 = 4\}$ **అయితే** $n(C) =$

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

$x+4 = 4$

$0+4 = 4$ so that $0 \in N$

$w = \{0, 1, 2, 3 ....\}$

$n(c) = 1$

3. $F = \{X/X \in IR, X2 = 1\}$ **అయితే** $n(F) =$

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

$F = \{x/x \in IR, x2 = 1\}$ – లాక్షణిక రూపం

$1 \in IR$, $12 = 1$; $-1 \in IR$, $(-1)2 = 1$

$F = \{1, -1\}$

$n(F) = 2$

4. తుల్య సమితులు


బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: $A = \{1, 2, 3, 4\}, B = \{a,b,c,d\}$ అయితే $n(A)=4, n(B) = 4$

- $n(A)= n(B)$
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా $B \subset A$

ఉదా:

1. $A = \{1, 2, 3, 4,5, 6\}, B = \{2, 4, 6\}$

$B \subset A$ అవుతుంది.

2. $B = \{2, 4, 6\}, B = \{2, 4, 6\}$

$B \subset A$

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

$A \subset A$ (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- $B \subset A, B \neq A$ అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

$A = \{1, 2, 3, 4,5, 6\}, B = \{1, 3, 5\}$

$B \subset A, B \neq A$

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా $A \supset B$ అని రాస్తారు.

ఉదా:

1. $A = \{1, 2, 3, 4\}, B = \{1, 2, 3\}$

$B \supset A, B \neq A$

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. $A \supset B$

2. $A = \{1, 2, 3, 4\}, B = \{1, 2, 3, 4\}$

$B \subset A, B=A$

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. $A \subset B, B \subset A$ అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. $A \subset B, B \subset C$ అయితే $A \subset C$ అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య $=2^n$

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య $= 2^n-1$

iii. క్రమోప సమితుల సంఖ్య $= 2^n-1$

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య $= 2^n-2$


డప్పు చప్పుళ్లు..పూనకాలతో..


కోయదొరల పలుకు..


వెయ్..చిందెయ్..


జలకాలాటలలో..


నాకు బొమ్మ కావాలి..



దర్జాగా దర్శనం..

ఈసారి టిక్కెట్లు లేవు..!

- మేడారం భక్తులకు తీపి కబురు
- 400హుండీల వినియోగానికే ఓకే
- గద్దెల పరిసరాల్లో డ్రైనేజీ నిర్మాణం
- కాటేజీల చుట్టూ ప్రహరీ నిర్మాణం
- మరో రెండు కల్యాణ కట్టల ఏర్పాటు
- తొలిసారి క్వాలిటీ కంపెనీ పేయింట్స్
- 25కిలో మీటర్ల పరిధిలో ఫ్లడ్ లైట్లు
- మహాజాతరకు దేవాదాయ శాఖ సిద్ధం



(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : మేడారం సమ్మక్కసారలమ్మ భక్తులకు తీపికబురు. మహాజాతరలో ఈసారి కూడా టిక్కెట్ల విధానం అమలు చేయవద్దని దేవాదాయ, ధర్మదాయ శాఖ నిర్ణయించింది. దర్శనం, తులాభారం, కోడెలు తిప్పడానికి భక్తుల నుంచి టిక్కెట్ల పద్ధతిన డబ్బు వసూలు చేసేది లేదని ప్రకటించింది. 2016 జాతరలో అనుసరించిన విధానాన్నే కొనసాగించనున్నట్లు వెల్లడించింది. టిక్కెట్ల పద్ధతిని పునఃప్రవేశపెట్టకుండా 400హుండీలు వినియోగించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో నీరు నిల్వకుండా బయటకు పంపడానికి తాజాగా డ్రైనేజీ నిర్మిస్తున్నారు. తలనీలాలు సమర్పించే భక్తుల కోసం అదనంగా మరో రెండు కల్యాణకట్టల నిర్మాణం చేపట్టారు. సమ్మక్కసారలమ్మ దర్శనం కోసం మేడారం వచ్చే భక్తుల సంఖ్య ఈసారి మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాతర పరిసరాల్లో సుమారు 25కిలోమీటర్ల పరిధిలో విద్యుత్ లైట్లు అమర్చే పనుల్లో తలమునకలయ్యారు. రహదారులకు ఇరువైపులా, పార్కింగ్ స్థలాల వద్ద లైటింగ్స్ ఏర్పాటు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జాతర పరిసరాల్లో ముఖ్యకూడళ్ల వద్ద ఫ్లడ్ లైట్లను అమర్చేందుకు సమాయత్తం అవుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని రీతిలో దేవాదాయ శాఖ ఈసారి రంగులు వేయడానికి ఏషియన్ కంపెనీకి చెందిన పెయింట్స్ వినియోగించనుండటం విశేషం.

మేడారం జాతర నిర్వహణలో దేవాదాయ శాఖది కీలకపాత్ర. మహాజాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55కోట్ల నుంచి దేవాదాయ శాఖకు జిల్లా కలెక్టర్ రూ.2.44కోట్లు కేటాయించారు. ఈ నిధుల నుంచి రూ. 78 లక్షలతో కొత్తగా ఐదు అభివృద్ధి పనులు చేపట్టేందుకు దేవాదాయ శాఖ ప్రణాళిక రూపొందించి అమల్లోకి తెచ్చింది. రూ.17లక్షలతో నిర్వహణ పనులు, రూ.1.49కోట్లతో తాత్కాలిక పనులు చేపట్టాలని నిర్ణయించింది. వీటిలో రూ.17 లక్షలతో ప్రస్తుతం మేడారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ఉన్న క్యూలైన్లను మరమ్మతులు చేసే పనులు చేపట్టింది. రూ.1.49 కోట్లతో మేడారం సమ్మక్కసారలమ్మ గద్దెల పరిసరాల్లో తాత్కాలిక పెండల్స్, మ్యాట్స్, టెంట్లు తదితర పనులు చేపట్టినట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, సమ్మక్కసారలమ్మ జాతర కార్యనిర్వహణ అధికారి(ఈఓ) రమేశ్ బాబు వెల్లడించారు. తమ శాఖ నుంచి ఈ జాతర కోసం చేపట్టిన పనుల్లో 90శాతం పూర్తికావచ్చినట్లు ఆయన తెలిపారు. మేడారం నుంచి చుట్టూ 25కిలోమీటర్ల పరిధిలో లైటింగ్స్ పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఈవో చెప్పారు. రహదారులకు రెండు వైపులా విద్యుత్ లైట్లను అమర్చే పనులు జరుగుతున్నాయని, సెంటర్‌లలో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేస్తామని రమేశ్‌బాబు తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో లైట్లు అమర్చుతున్నామని, పార్కింగ్ స్థలాలతో పాటు పోలీసుల పార్కింగ్, కారు పార్కింగ్‌ల వద్ద కూడా అదనంగా విద్యుత్ లైట్లు సమకూర్చుతున్నామని వెల్లడించారు.


అదనపు వసతులు

సమ్మక్కసారలమ్మ భక్తుల్లో చాలా మంది అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి ముందు తలనీలాలు సమర్పిస్తారు. ఇందుకోసం దేవాదాయ శాఖ గతంలో జంపన్నవాగు వద్ద రెండు కల్యాణకట్టలు నిర్మించింది. తలనీలాలు అర్పించడానికి భక్తులు ఈ రెండు కల్యాణకట్టల వద్ద క్యూలో నిలబడి ఇబ్బందులు పడుతుండడాన్ని గుర్తించిన దేవాదాయ శాఖ ఈసారి అదనంగా మరో రెండు కల్యాణకట్టల నిర్మాణానికి ప్రతిపాదించింది. ఒక్కో కల్యాణ కట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.18.75లక్షల చొప్పున మంజూరుచేసింది. ఈ నిధులతో దేవాదాయ శాఖ అధికారులు జంపన్న వాగు వద్ద గతంలో ఉన్న కళ్యాణకట్టల పక్కనే కొత్తగా రెండు కల్యాణకట్టల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఇవి పూర్తయితే మేడారంలో కల్యాణకట్టల సంఖ్య నాలుగుకు చేరనుంది. కల్యాణకట్టలతో పాటు కొత్తగా దేవాదాయ శాఖ మేడారంలోని అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టింది. జాతర సమయంలో అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి ఉపయోగించిన నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. దీంతో దేవాదాయ శాఖ అధికారులు అమ్మవార్ల గద్దెల ప్రహరీ అవతల గుంతతవ్వి గద్దెల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి వినియోగించిన నీటిని ఆ గుంతలోకి పంపేవారు. ఈ క్రమంలో గద్దెల ప్రహరీ బయట బురదమయం కావడం వల్ల జాతర విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందితో పాటు అమ్మవార్ల దర్శనం కోసం మేడారం వచ్చిన భక్తులు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారం కోసం దేవాదాయ శాఖ ఈ సారి మేడారంలో అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో డ్రైనేజీ నిర్మాణానికి పూనుకుంది. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి ఉపయోగించిన నీరు, సమీపంలోని కాటేజీల వద్ద వినియోగించిన నీరు గానీ బయటకు వెళ్లిపోయేలా సుమారు 200మీటర్ల పొడవునా డ్రైనేజీ నిర్మిస్తున్నారు. దీంతో ఇక నుంచి గద్దెల ప్రాంగణంలో, కాటేజీల వద్ద గానీ నీటి నిల్వ కోసం గుంతలు తవ్వాల్సిన అవసరం లేదు. ఇక్కడ వినియోగించిన నీరు డ్రైనేజీ ద్వారా అమ్మవార్ల గద్దెల పరిసరాల నుంచి మేడారం గ్రామం వైపు బయటకు వెళ్లనుంది. సుమారు రూ.22 లక్షలతో చేపట్టిన ఈ డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరాయి. మేడారం సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఉన్న కాటేజీల చుట్టూ రూ.8.50లక్షలతో కొత్తగా ప్రహరీ కూడా నిర్మిస్తున్నారు.

- క్వాలిటీ కలర్స్

ముందెన్నడూ లేని రీతిలో మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణ కోసం దేవాదాయ శాఖ అధికారులు తొలిసారి క్వాలిటీ కలర్స్ వాడేందుకు నిర్ణయించడం 2018 మహాజాతర స్పెషల్. ఇన్నాళ్లూ అమ్మవార్ల గద్దెలతో పాటు సాలారం, క్యూలైన్లు, హుండీలు, ఆర్చి గేట్లు, కాటేజీలతో పాటు ఇతర అవసరాలకు రంగులు వేసే పనులను దేవాదాయ శాఖ అధికారులు కాంట్రాక్టర్లకు అప్పగించారు. లాభార్జన కోసం కాంట్రాక్టర్లు మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే క్వాలిటీ లేని కంపెనీల కలర్స్ కొనుగోలు చేసి వినియోగించారు. ప్రతీ జాతర సమయంలో ఇదే జరిగింది. క్వాలిటీ లేకపోవడం వల్ల రంగులు వేసిన కొద్దిరోజులకే పాత పరిస్థితి ఉత్పన్నమయ్యేది. ఈసారి అలా కాకుండా మార్కెట్‌లో క్వాలిటీ కంపెనీగా పేరు ఉన్న ఏషియన్ పెయింట్స్ మాత్రమే ఉపయోగించడానికి దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకంగా ఏషియన్ పెయింట్స్ వేసే బాధ్యతలను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. శుక్రవారం నుంచి పనులు ప్రారంభమై మూడు రోజుల్లో పూర్తవుతాయని జాతర ఈవో రమేశ్‌బాబు 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు.




జాతరలో బిగించడానికి సిద్ధంగా ఉన్న ఫ్లడ్ లైట్స్


ముమ్మరంగా సాగుతున్న డ్రైనేజీ పనులు..

తల్లుల దీవెనల కోసం..

తాడ్వాయి, జనవరి04: మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు గురువారం భక్తులు పోటెత్తారు. సమ్మక్క దేవత గద్దెపై కొలువు దీరే రోజు గురువారం కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి..అమ్మవార్ల గద్దెల వద్దకు బంగారం సమర్పించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో మేడారం పరిసరాలో భక్తులతో కళ కళ లాడుతున్నాయి.



- హుండీలు సిద్ధం

తెలంగాణలో టీఆర్ఎస్ కొలువుదీరిన తర్వాత 2016లో తొలిసారి మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర జరిగింది. ఈ జాతర సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిలో టిక్కెట్ల విధానం రద్దు ఒకటి. ఆదాయం కోసం టిక్కెట్ల పద్ధతి అమలు చేయడం వల్ల దర్శన సమయంలో గద్దెల వద్ద తొక్కిసలాట, తోపులాట, చైన్‌స్నాచింగ్‌ల వంటివి చోటుచేసుకుంటున్నట్లు తన దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు టిక్కెట్ల విధానం నిలిపివేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. దీంతో 2016 జాతరలో దర్శనం, తులాభారం, కోడెలు తిప్పడానికి భక్తుల నుంచి డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చే పద్ధతిని దేవాదాయ శాఖ అధికారులు నిలిపివేశారు. అంతకుముందు 2014 మహాజాతర వరకు వరుసగా దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక దర్శనం రూ.100, తులాభారం రూ.1000, కోడెలు తిప్పడానికి రూ.200చొప్పున భక్తుల నుంచి డబ్బు తీసుకుని టిక్కెట్లు ఇచ్చే పద్ధతి అమలు చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో 2016 జాతర సమయంలో టిక్కెట్ల విధానం రద్దు కావటంతో సమ్మక్కసారలమ్మ భక్తులు ఊరటపొందారు. టిక్కెట్ల పద్ధతి తొలగించినందున దేవాదాయ శాఖ అధికారులు 2016జాతరలో హుండీల సంఖ్య పెంచారు. గతంలో ఉపయోగించిన 300 హుండీలకు తోడు అదనంగా మరో 100హుండీలు వినియోగించారు. ఈసారి కూడా గత జాతర విధానమే అమలు చేయాలని నిర్ణయించారు. దర్శనం, తులాభారం, కోడెలు తిప్పటానికి భక్తుల నుంచి డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇవ్వడం వంటి విధానం ఈ జాతరలోనూ ఉండదని, గత జాతర మాదిరిగానే ఈసారీ 400 హుండీలు వినియోగిస్తామని ఈఓ రమేశ్‌బాబు తెలిపారు. రోజురోజుకు మేడారం సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో హుండీలను కూడా సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 15 హుండీలను అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.

మహాజాతరను జాతీయ పండుగగా ప్రకటించాలి

- పార్లమెంట్‌లో ఎంపీ సీతారాం నాయక్



ములుగు,నమస్తేతెలంగాణ, జనవరి 04: దక్షిణ భారతదేశ, తెలంగాణ కుంభమేళగా జరుపుకునే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు సీతారాంనాయక్ కోరారు. గురువారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లెవనెత్తారు. లిఖితపూర్వకంగా స్పీకర్‌కు లేఖను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతీ రెండేళ్లకోసారి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. దేశంలోనే ఇంత పెద్ద గిరిజన జాతర ఎక్కడా లేదని పూర్తిగా గిరిజన సంస్కృతీసంప్రదాయాల ప్రకారం జరిగే ఈ జాతరకు మహా చారిత్రక నేపథ్యం ఉందని తెలిపారు. తర తరాలుగా ఆదివాసీలు మేడారం సమ్మక్క సారలమ్మను ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్నారని వారితోపాటు దేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన సుమారు కోటి మంది భక్తులు జాతరకు హాజరు అవుతారని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోని భక్తులు తరలివస్తారని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.80 కోట్లు నిధులను మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా కేంద్ర గిరిజన, వ్యవహారాల మంత్రిత్వ శాఖ చొరవ తీసుకుని జాతీయ పండుగగా ప్రకటించాలని ఆయన కోరారు. జాతీయ పండుగ కోసం అనేక సంవత్సరాలుగా ఇక్కడి గిరిజన పెద్దలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారని అయినప్పటికీ నెరవేరలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో సైతం తీర్మానం చేసి పంపిందన్నారు.

పల్లె నుంచి పార్లమెంట్ దాక..

నిజానికి మేడారానికి జాతీయ పండుగ హోదా కల్పించాలని స్థానిక గిరిజన నాయకులు కొన్ని దశాబ్దాలుగా కోరుతున్నారు. అయినప్పటికీ ఆనాటి పాలక వర్గాలు పట్టించుకున్న పాపాన పోలదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పండుగ కోసం ప్రతిపాదనలు పంపించడంతో పాటు నేరుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో బృందాన్ని ఢిల్లీకి పంపించి సంబంధిత మంత్రులకు, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పాటు గురువారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఆజ్మీరా సీతారాంనాయక్ నేరుగా పార్లమెంట్‌లోనే ప్రస్తావించి ఈ అంశాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లగలిగారు.

మేడారానికి బల్దియా పారిశుధ్య కార్మికులు

వరంగల్,నమస్తేతెలంగాణ : సమ్మక్క, సారలమ్మ తల్లుల సేవలో బల్దియా పారిశుధ్య కార్మికులు తరించనున్నారు. కుంభమేళాగా అభివర్ణించే మేడారం మహా జాతరకు సుమారు కోటి మంది భక్తులు హాజరవుతారన్న అంచనాల నేపథ్యంలో జాతరలో పారిశుధ్య సేవలు అందించేందుకు గ్రేటర్ కార్పొరేషన్ నుంచి పారిశుధ్య కార్మికులను పంపించనున్నారు. గత జాతర సమయంలో అత్యుత్తమ పారిశుధ్య సేవలు గ్రేటర్ కార్మికులు అందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్ర మెప్మా డైరెక్టర్ వందన్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ పాల్గున్, భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్, గ్రేటర్ ఎంహెచ్‌వో రాజారెడ్డి మేడారంలో పర్యటించారు. అక్కడ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోటికిపైగా భక్తులు హాజరయ్యే జాతరకు ఎంత మంది పారిశుధ్య కార్మికులు అవసరం అవుతుందన్న దానిపై వారు చర్చించారు. ఇప్పటికే భూపాలపల్లి కలెక్టర్ గ్రేటర్ కార్పొరేషన్ నుంచి పారిశుధ్య కార్మికులు జాతరలో సేవలు అందించేందుకు పంపించాలని అర్బన్ కలెక్టర్‌కు లేఖ రాశారు.

500 మంది కార్మికులు

సమ్మక్క , సారలమ్మల జాతరలో పారిశ్యుధ సేవలందించేందుకు గ్రేటర్ కార్పొరేషన్ నుంచి 500 మంది కార్మికులను పంపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గత జాతర కంటే ఎక్కువ సంఖ్యలో కార్మికులను పంపించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. 500 మంది పారిశుధ్య కార్మికులతో పాటు 20 మంది జవాన్లు, 6 శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో పాటు ఒక శానిటరీ సూపర్‌వైజర్‌ను మేడారం జాతరలో పారిశుధ్య సేవలను అందించేందుకు గ్రేటర్ అధికారులు పంపించనున్నారు.

స్వచ్ఛ జాతర కోసం..

మేడారంలో మున్సిపాలిటీ అధికారుల పర్యటన

తాడ్వాయి, జనవరి04: మహాజాతర అనంతరం జాతరకు ముందు మేడారాన్ని స్వచ్ఛత నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈమేరకు గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు అధికారులు మేడారంలో పర్యటించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణాన్ని పరిశీలించిన వారు జాతర అనంతరం ఇదే వాతావరణాన్ని నెలకొల్పేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. గద్దెల పరిసరాలతో పాటు జాతర పరిసరాల్లోని ఆర్టీసి బస్టాండ్, శివరాంసాగర్ చెరువు, చిలకలగుట్ట, జంపన్నవాగు తదితర ప్రాంతాలలో పర్యటించి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటించిన వారిలో ఏఎండీ వెప్మా వందన్‌కుమార్, ఏడీఎంఏ అనురాధ, డివిజనల్ డైరెక్టర్ జిన్‌సాంగ్‌సన్, భూపాలపల్లి నగర మున్సిపాలిటీ అధికారి రవీందర్ యాదవ్ తదితరులున్నారు.




డప్పు చప్పుళ్లు...పూనకాలతో..


కోయదొరల పలుకు..


వెయ్..చిందెయ్..



దర్జాగా దర్శనం..

ఈసారి టిక్కెట్లు లేవు..!

- మేడారం భక్తులకు తీపి కబురు
- 400హుండీల వినియోగానికే ఓకే
- గద్దెల పరిసరాల్లో డ్రైనేజీ నిర్మాణం
- కాటేజీల చుట్టూ ప్రహరీ నిర్మాణం
- మరో రెండు కల్యాణ కట్టల ఏర్పాటు
- తొలిసారి క్వాలిటీ కంపెనీ పేయింట్స్
- 25కిలో మీటర్ల పరిధిలో ఫ్లడ్ లైట్లు
- మహాజాతరకు దేవాదాయ శాఖ సిద్ధం



(జయశంకర్ జిల్లా ప్రతినిధి-నమస్తే తెలంగాణ) : మేడారం సమ్మక్కసారలమ్మ భక్తులకు తీపికబురు. మహాజాతరలో ఈసారి కూడా టిక్కెట్ల విధానం అమలు చేయవద్దని దేవాదాయ, ధర్మదాయ శాఖ నిర్ణయించింది. దర్శనం, తులాభారం, కోడెలు తిప్పడానికి భక్తుల నుంచి టిక్కెట్ల పద్ధతిన డబ్బు వసూలు చేసేది లేదని ప్రకటించింది. 2016 జాతరలో అనుసరించిన విధానాన్నే కొనసాగించనున్నట్లు వెల్లడించింది. టిక్కెట్ల పద్ధతిని పునఃప్రవేశపెట్టకుండా 400హుండీలు వినియోగించేందుకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో నీరు నిల్వకుండా బయటకు పంపడానికి తాజాగా డ్రైనేజీ నిర్మిస్తున్నారు. తలనీలాలు సమర్పించే భక్తుల కోసం అదనంగా మరో రెండు కల్యాణకట్టల నిర్మాణం చేపట్టారు. సమ్మక్కసారలమ్మ దర్శనం కోసం మేడారం వచ్చే భక్తుల సంఖ్య ఈసారి మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాతర పరిసరాల్లో సుమారు 25కిలోమీటర్ల పరిధిలో విద్యుత్ లైట్లు అమర్చే పనుల్లో తలమునకలయ్యారు. రహదారులకు ఇరువైపులా, పార్కింగ్ స్థలాల వద్ద లైటింగ్స్ ఏర్పాటు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. జాతర పరిసరాల్లో ముఖ్యకూడళ్ల వద్ద ఫ్లడ్ లైట్లను అమర్చేందుకు సమాయత్తం అవుతున్నారు. గతంలో ఎప్పుడూ లేని రీతిలో దేవాదాయ శాఖ ఈసారి రంగులు వేయడానికి ఏషియన్ కంపెనీకి చెందిన పెయింట్స్ వినియోగించనుండటం విశేషం.

మేడారం జాతర నిర్వహణలో దేవాదాయ శాఖది కీలకపాత్ర. మహాజాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.80.55కోట్ల నుంచి దేవాదాయ శాఖకు జిల్లా కలెక్టర్ రూ.2.44కోట్లు కేటాయించారు. ఈ నిధుల నుంచి రూ. 78 లక్షలతో కొత్తగా ఐదు అభివృద్ధి పనులు చేపట్టేందుకు దేవాదాయ శాఖ ప్రణాళిక రూపొందించి అమల్లోకి తెచ్చింది. రూ.17లక్షలతో నిర్వహణ పనులు, రూ.1.49కోట్లతో తాత్కాలిక పనులు చేపట్టాలని నిర్ణయించింది. వీటిలో రూ.17 లక్షలతో ప్రస్తుతం మేడారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ఉన్న క్యూలైన్లను మరమ్మతులు చేసే పనులు చేపట్టింది. రూ.1.49 కోట్లతో మేడారం సమ్మక్కసారలమ్మ గద్దెల పరిసరాల్లో తాత్కాలిక పెండల్స్, మ్యాట్స్, టెంట్లు తదితర పనులు చేపట్టినట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, సమ్మక్కసారలమ్మ జాతర కార్యనిర్వహణ అధికారి(ఈఓ) రమేశ్ బాబు వెల్లడించారు. తమ శాఖ నుంచి ఈ జాతర కోసం చేపట్టిన పనుల్లో 90శాతం పూర్తికావచ్చినట్లు ఆయన తెలిపారు. మేడారం నుంచి చుట్టూ 25కిలోమీటర్ల పరిధిలో లైటింగ్స్ పనులు చురుగ్గా సాగుతున్నట్లు ఈవో చెప్పారు. రహదారులకు రెండు వైపులా విద్యుత్ లైట్లను అమర్చే పనులు జరుగుతున్నాయని, సెంటర్లలో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేస్తామని రమేశ్‌బాబు తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ సంఖ్యలో లైట్లు అమర్చుతున్నామని, పార్కింగ్ స్థలాలతో పాటు పోలీసుల పార్కింగ్, కారు పార్కింగ్‌ల వద్ద కూడా అదనంగా విద్యుత్ లైట్లు సమకూర్చుతున్నామని వెల్లడించారు.


అదనపు వసతులు

సమ్మక్కసారలమ్మ భక్తుల్లో చాలా మంది అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవడానికి ముందు తలనీలాలు సమర్పిస్తారు. ఇందుకోసం దేవాదాయ శాఖ గతంలో జంపన్నవాగు వద్ద రెండు కల్యాణకట్టలు నిర్మించింది. తలనీలాలు అర్పించడానికి భక్తులు ఈ రెండు కల్యాణకట్టల వద్ద క్యూలో నిలబడి ఇబ్బందులు పడుతుండడాన్ని గుర్తించిన దేవాదాయ శాఖ ఈసారి అదనంగా మరో రెండు కల్యాణకట్టల నిర్మాణానికి ప్రతిపాదించింది. ఒక్కో కల్యాణ కట్ట నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.18.75లక్షల చొప్పున మంజూరుచేసింది. ఈ నిధులతో దేవాదాయ శాఖ అధికారులు జంపన్న వాగు వద్ద గతంలో ఉన్న కళ్యాణకట్టల పక్కనే కొత్తగా రెండు కల్యాణకట్టల నిర్మాణ పనులు చేపట్టారు. ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయి. ఇవి పూర్తయితే మేడారంలో కల్యాణకట్టల సంఖ్య నాలుగుకు చేరనుంది. కల్యాణకట్టలతో పాటు కొత్తగా దేవాదాయ శాఖ మేడారంలోని అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టింది. జాతర సమయంలో అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి ఉపయోగించిన నీరు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండేది. దీంతో దేవాదాయ శాఖ అధికారులు అమ్మవార్ల గద్దెల ప్రహరీ అవతల గుంతతవ్వి గద్దెల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి వినియోగించిన నీటిని ఆ గుంతలోకి పంపేవారు. ఈ క్రమంలో గద్దెల ప్రహరీ బయట బురదమయం కావడం వల్ల జాతర విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందితో పాటు అమ్మవార్ల దర్శనం కోసం మేడారం వచ్చిన భక్తులు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చేది. ఈ సమస్య పరిష్కారం కోసం దేవాదాయ శాఖ ఈ సారి మేడారంలో అమ్మవార్ల గద్దెల పరిసరాల్లో డ్రైనేజీ నిర్మాణానికి పూనుకుంది. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాన్ని శుభ్రం చేయడానికి ఉపయోగించిన నీరు, సమీపంలోని కాటేజీల వద్ద వినియోగించిన నీరు గానీ బయటకు వెళ్లిపోయేలా సుమారు 200మీటర్ల పొడవునా డ్రైనేజీ నిర్మిస్తున్నారు. దీంతో ఇక నుంచి గద్దెల ప్రాంగణంలో, కాటేజీల వద్ద గానీ నీటి నిల్వ కోసం గుంతలు తవ్వాల్సిన అవసరం లేదు. ఇక్కడ వినియోగించిన నీరు డ్రైనేజీ ద్వారా అమ్మవార్ల గద్దెల పరిసరాల నుంచి మేడారం గ్రామం వైపు బయటకు వెళ్లనుంది. సుమారు రూ.22 లక్షలతో చేపట్టిన ఈ డ్రైనేజీ నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరాయి. మేడారం సమ్మక్కసారలమ్మ గద్దెల ప్రాంగణానికి సమీపంలో ఉన్న కాటేజీల చుట్టూ రూ.8.50లక్షలతో కొత్తగా ప్రహరీ కూడా నిర్మిస్తున్నారు.

- క్వాలిటీ కలర్స్

ముందెన్నడూ లేని రీతిలో మేడారం సమ్మక్కసారలమ్మ జాతర నిర్వహణ కోసం దేవాదాయ శాఖ అధికారులు తొలిసారి క్వాలిటీ కలర్స్ వాడేందుకు నిర్ణయించడం 2018 మహాజాతర స్పెషల్. ఇన్నాళ్లూ అమ్మవార్ల గద్దెలతో పాటు సాలారం, క్యూలైన్లు, హుండీలు, ఆర్చి గేట్లు, కాటేజీలతో పాటు ఇతర అవసరాలకు రంగులు వేసే పనులను దేవాదాయ శాఖ అధికారులు కాంట్రాక్టర్లకు అప్పగించారు. లాభార్జన కోసం కాంట్రాక్టర్లు మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే క్వాలిటీ లేని కంపెనీల కలర్స్ కొనుగోలు చేసి వినియోగించారు. ప్రతీ జాతర సమయంలో ఇదే జరిగింది. క్వాలిటీ లేకపోవడం వల్ల రంగులు వేసిన కొద్దిరోజులకే పాత పరిస్థితి ఉత్పన్నమయ్యేది. ఈసారి అలా కాకుండా మార్కెట్‌లో క్వాలిటీ కంపెనీగా పేరు ఉన్న ఏషియన్ పెయింట్స్ మాత్రమే ఉపయోగించడానికి దేవాదాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకంగా ఏషియన్ పెయింట్స్ వేసే బాధ్యతలను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. శుక్రవారం నుంచి పనులు ప్రారంభమై మూడు రోజుల్లో పూర్తవుతాయని జాతర ఈవో రమేశ్‌బాబు 'నమస్తే తెలంగాణ'కు చెప్పారు.




జాతరలో బిగించడానికి సిద్ధంగా ఉన్న ఫ్లడ్ లైట్స్


ముమ్మరంగా సాగుతున్న డ్రైనేజీ పనులు..

- హుండీలు సిద్ధం

తెలంగాణలో టీఆర్ఎస్ కొలువుదీరిన తర్వాత 2016లో తొలిసారి మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర జరిగింది. ఈ జాతర సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. వీటిలో టిక్కెట్ల విధానం రద్దు ఒకటి. ఆదాయం కోసం టిక్కెట్ల పద్ధతి అమలు చేయడం వల్ల దర్శన సమయంలో గద్దెల వద్ద తొక్కిసలాట, తోపులాట, చైన్‌స్నాచింగ్‌ల వంటివి చోటుచేసుకుంటున్నట్లు తన దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు టిక్కెట్ల విధానం నిలిపివేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. దీంతో 2016 జాతరలో దర్శనం, తులాభారం, కోడెలు తిప్పడానికి భక్తుల నుంచి డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇచ్చే పద్ధతిని దేవాదాయ శాఖ అధికారులు నిలిపివేశారు. అంతకుముందు 2014 మహాజాతర వరకు వరుసగా దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక దర్శనం రూ.100, తులాభారం రూ.1000, కోడెలు తిప్పడానికి రూ.200చొప్పున భక్తుల నుంచి డబ్బు తీసుకుని టిక్కెట్లు ఇచ్చే పద్ధతి అమలు చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో 2016 జాతర సమయంలో టిక్కెట్ల విధానం రద్దు కావటంతో సమ్మక్కసారలమ్మ భక్తులు ఊరటపొందారు. టిక్కెట్ల పద్ధతి తొలగించినందున దేవాదాయ శాఖ అధికారులు 2016జాతరలో హుండీల సంఖ్య పెంచారు. గతంలో ఉపయోగించిన 300 హుండీలకు తోడు అదనంగా మరో 100హుండీలు వినియోగించారు. ఈసారి కూడా గత జాతర విధానమే అమలు చేయాలని నిర్ణయించారు. దర్శనం, తులాభారం, కోడెలు తిప్పటానికి భక్తుల నుంచి డబ్బులు తీసుకుని టిక్కెట్లు ఇవ్వడం వంటి విధానం ఈ జాతరలోనూ ఉండదని, గత జాతర మాదిరిగానే ఈసారి 400 హుండీలు వినియోగిస్తామని ఈఓ రమేశ్‌బాబు తెలిపారు. రోజురోజుకు మేడారం సందర్శించే భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో హుండీలను కూడా సిద్ధం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం 15 హుండీలను అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.

తల్లుల దీవెనల కోసం..

తాడ్వాయి, జనవరి04: మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు గురువారం భక్తులు పోటెత్తారు. సమ్మక్క దేవత గద్దెపై కొలువు దీరే రోజు గురువారం కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించి..అమ్మవార్ల గద్దెల వద్దకు బంగారం సమర్పించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులతో మేడారం పరిసరాలో భక్తులతో కళ కళ లాడుతున్నాయి.




జలకాలాటలలో..


నాకు బొమ్మ కావాలి..

మహాజాతరను జాతీయ పండుగగా ప్రకటించాలి

- పార్లమెంట్‌లో ఎంపీ సీతారాం నాయక్



ములుగు,నమస్తేతెలంగాణ, జనవరి 04: దక్షిణ భారతదేశ, తెలంగాణ కుంభమేళగా జరుపుకునే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరను జాతీయ పండుగగా ప్రకటించాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు సీతారాంనాయక్ కోరారు. గురువారం పార్లమెంట్ జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని లెవనెత్తారు. లిఖితపూర్వకంగా స్పీకర్‌కు లేఖను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతీ రెండేళ్లకోసారి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. దేశంలోనే ఇంత పెద్ద గిరిజన జాతర ఎక్కడా లేదని పూర్తిగా గిరిజన సంస్కృతీసంప్రదాయాల ప్రకారం జరిగే ఈ జాతరకు మహా చారిత్రక నేపథ్యం ఉందని తెలిపారు. తర తరాలుగా ఆదివాసీలు మేడారం సమ్మక్క సారలమ్మను ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్నారని వారితోపాటు దేశంలోని ఆరు రాష్ట్రాలకు చెందిన సుమారు కోటి మంది భక్తులు జాతరకు హాజరు అవుతారని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లోని భక్తులు తరలివస్తారని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.80 కోట్లు నిధులను మంజూరు చేసి పనులు చేపట్టిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా కేంద్ర గిరిజన, వ్యవహారాల మంత్రిత్వ శాఖ చొరవ తీసుకుని జాతీయ పండుగగా ప్రకటించాలని ఆయన కోరారు. జాతీయ పండుగ కోసం అనేక సంవత్సరాలుగా ఇక్కడి గిరిజన పెద్దలు, ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారని అయినప్పటికీ నెరవేరలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో సైతం తీర్మానం చేసి పంపిందన్నారు.

పల్లె నుంచి పార్లమెంట్ దాక..

నిజానికి మేడారానికి జాతీయ పండుగ హోదా కల్పించాలని స్థానిక గిరిజన నాయకులు కొన్ని దశాబ్దాలుగా కోరుతున్నారు. అయినప్పటికీ ఆనాటి పాలక వర్గాలు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పండుగ కోసం ప్రతిపాదనలు పంపించడంతో పాటు నేరుగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో బృందాన్ని ఢిల్లీకి పంపించి సంబంధిత మంత్రులకు, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పాటు గురువారం మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఆజ్మీరా సీతారాంనాయక్ నేరుగా పార్లమెంట్‌లోనే ప్రస్తావించి ఈ అంశాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లగలిగారు.

మేడారానికి బల్దియా పారిశుధ్య కార్మికులు

వరంగల్,నమస్తేతెలంగాణ : సమ్మక్క, సారలమ్మ తల్లుల సేవలో బల్దియా పారిశుధ్య కార్మికులు తరించనున్నారు. కుంభమేళాగా అభివర్ణించే మేడారం మహా జాతరకు సుమారు కోటి మంది భక్తులు హాజరవుతారన్న అంచనాల నేపథ్యంలో జాతరలో పారిశుధ్య సేవలు అందించేందుకు గ్రేటర్ కార్పొరేషన్ నుంచి పారిశుధ్య కార్మికులను పంపించనున్నారు. గత జాతర సమయంలో అత్యుత్తమ పారిశుధ్య సేవలు గ్రేటర్ కార్మికులు అందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం రాష్ట్ర మెప్మా డైరెక్టర్ వందన్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ పాల్గున్, భూపాలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రవీందర్, గ్రేటర్ ఎంహెచ్‌వో రాజారెడ్డి మేడారంలో పర్యటించారు. అక్కడ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోటికిపైగా భక్తులు హాజరయ్యే జాతరకు ఎంత మంది పారిశుధ్య కార్మికులు అవసరం అవుతుందన్న దానిపై వారు చర్చించారు. ఇప్పటికే భూపాలపల్లి కలెక్టర్ గ్రేటర్ కార్పొరేషన్ నుంచి పారిశుధ్య కార్మికులు జాతరలో సేవలు అందించేందుకు పంపించాలని అర్బన్ కలెక్టర్‌కు లేఖ రాశారు.

500 మంది కార్మికులు

సమ్మక్క , సారలమ్మల జాతరలో పారిశ్యుధ సేవలందించేందుకు గ్రేటర్ కార్పొరేషన్ నుంచి 500 మంది కార్మికులను పంపించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గత జాతర కంటే ఎక్కువ సంఖ్యలో కార్మికులను పంపించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. 500 మంది పారిశుధ్య కార్మికులతో పాటు 20 మంది జవాన్లు, 6 శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో పాటు ఒక శానిటరీ సూపర్‌వైజర్‌ను మేడారం జాతరలో పారిశుధ్య సేవలను అందించేందుకు గ్రేటర్ అధికారులు పంపించనున్నారు.

స్వచ్ఛ జాతర కోసం..


మేడారంలో మున్సిపాలిటీ అధికారుల పర్యటన

తాడ్వాయి, జనవరి04: మహాజాతర అనంతరం జాతరకు ముందు మేడారాన్ని స్వచ్ఛత నెలకొల్పేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈమేరకు గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు అధికారులు మేడారంలో పర్యటించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణాన్ని పరిశీలించిన వారు జాతర అనంతరం ఇదే వాతావరణాన్ని నెలకొల్పేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. గద్దెల పరిసరాలతో పాటు జాతర పరిసరాల్లోని ఆర్టీసి బస్టాండ్, శివరాంసాగర్ చెరువు, చిలకలగుట్ట, జంపన్నవాగు తదితర ప్రాంతాలలో పర్యటించి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటించిన వారిలో ఏఎండీ మెప్మా వందన్‌కుమార్, ఏడీఎంఏ అనురాధ, డివిజనల్ డైరెక్టర్ జిన్‌సాంగ్‌సన్, భూపాలపల్లి నగర మున్సిపాలిటీ అధికారి రవీందర్ యాదవ్ తదితరులున్నారు.



NEET MODEL PAPER





Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad

Continue From Dec 30th (2017)

24) (A): Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere

29) Select the correct option

II	
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5 3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

4) Both 1 &2

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H2S & CO2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure
A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3



నెక్కొండ మండలం నాగారం గ్రామంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి



పెద్దకొర్పోలులో ర్యాలీగా వెళుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

పెద్దన్న పల్లె ప్రగతికి
పల్లె పల్లెనా విశేష ఆదరణ

- పెద్దకొర్పోలులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- వేసవిలో వట్టివాగుపై బ్రిడ్జి నిర్మాణం : పెద్ది సుదర్శన్‌రెడ్డి
- ఇంటింటికీ వెళ్లి ప్రజలతో పలకరింపు

నెక్కొండ, జనవరి04 : రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె ప్రగతి రెండో విడత కార్యక్రమానికి గ్రామాల్లో విశేష ఆదరణ లభిస్తోంది. గురువారం నెక్కొండ మండలంలోని పెద్దకొర్పోలు, నాగారం, చిన్నకొర్పోలు గ్రామాల్లో పల్లె ప్రగతి కార్యక్రమం జరిగింది. ఆయా గ్రామాల్లో మహిళలు బతుకమ్మ, బోనాలతో సంప్రదాయ పద్ధతిలో పెద్దికి స్వాగతం పలికారు. బుధవారం రాత్రి పెద్దకొర్పోలు గ్రామంలో పల్లె నిద్ర చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి గురువారం తెల్లవారుజామునే చలి సైతం లెక్కచేయకుండా పెద్దకొర్పోలు శివారు వెంకట్‌తండాలో పర్యటించారు. తండా వాసుల సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వ పథకాల పనితీరుపై ఆరా తీశారు. తండాలో విద్యుత్ సమస్యను పెద్ది దృష్టికి తీసుకురాగా వెంటనే విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని సూచించారు. అనంతరం రేకులతండా, నాగారం శివారు నక్కలగుట్ట తండాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాగారం లో పర్యటించిన ఆయన గ్రామంలో సమస్యలను చూసి చలించిపోయారు. మండల కేంద్రానికి దూరంగా ఉన్న నాగారంలో గత ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించాయని గ్రామస్తులు పెద్ది దృష్టికి తీసుకొచ్చారు.

ప్రతి వీధిలో సీసీ రోడ్డు వేయిస్తా..

రెండేళ్లలో నాగారంలో ప్రతి వీధిలో సీసీ రోడ్డు వేయిస్తానని పెద్ది హామీ ఇచ్చారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగానే గ్రామాల్లో సమస్యలు అపరిష్కృతంగా పేరుకుపోయాయన్నారు. నియోజకవర్గంలో నెక్కొండ చాలా వెనకబడి ఉందని, అందుకే మండలానికి అధిక నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. నాగారంలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే, వట్టివాగుపై బ్రిడ్జి నిర్మాణ విషయం సీఎం కేసీఆర్ దృష్టిలో ఉన్నట్లు తెలిపారు. వచ్చే వేసవిలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లను కూడా సబ్సిడీపై ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ నబీ, మహ్మద్ నుస్రత్ తన్వీర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుంటుక సోమయ్య, మారం రాము, వైస్‌ఎంపీపీ సారంగం, సర్పంచ్‌లు పర్కాల భిక్షపతి, మెండె పద్మకుమారస్వామి, గుగులోత్ నందా, పులి ప్రసాద్, సంగని సూరయ్య, ఎంపీటీసీ అంబాల శాంతమ్మ, నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, రాంగోపాల్, శివకుమార్, సత్యం, అజయ్, శ్యామ్‌రెడ్డి, వెంక న్న, సురేశ్, వినయ్‌రెడ్డి, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.



పెద్దకొర్పోలులో జెండా ఆవిష్కరిస్తున్న పెద్ది



ఇటుకాలపల్లి సర్పంచ్ ఇంట్లో నిద్రపోతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఇటుకాలపల్లిలో పెద్ది పల్లె నిద్ర

నర్సంపేట రూరల్, జనవరి04: పెద్ది సుదర్శన్‌రెడ్డి చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం గురువారం రాత్రి మండలంలోని ఇటుకాలపల్లి గ్రామానికి చేరుకుంది. సర్పంచ్ సున్నం కొమ్మాలు ఇంట్లో పెద్ది రాత్రి బస చేశారు. అక్కడే భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. తొలుత పెద్దికి పలువురు నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఆయన వెంట ఎంపీటీసీ కట్ల సుధాకర్, టీఆర్‌ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజు, జమాండ్ల చంద్రమౌళి ఉన్నారు.

దండకారణ్య జీవితం
ఊహించుకోలేను..

- ప్రజల ఆశీస్సులతో సాధారణ జీవితం గడుపుతా
- రాజకీయాల్లో చేరే ఆలోచన లేదు
- ఇప్పుడున్నది గతంలో మాదిరి ప్రభుత్వం కాదు..
- మాజీ మావోయిస్టు అనిత అలియాస్ రజిత



దామెర, జనవరి 04: దండకారణ్య జీవితం ఊహించుకోలేక పోతున్నాని, అప్పుడు అరణ్యంలో ప్రజల మధ్య ఉండేదానినని, ఇక్కడికి వచ్చాక పుట్టి పెరిగిన గ్రామ ప్రజలు, స్నేహితులు, బంధువుల ప్రేమానురాగాలు పొందుతున్నానని మాజీ మావోయిస్టు అనిత అలియాస్ రజిత అన్నారు. వారం క్రితం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు జంపన్న, ఆయన సతీమణి అనిత అలియాస్ రజిత ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనిత తన స్వగ్రామం వరంగల్ రూరల్ జిల్లా దామెర మండల కేంద్రంలోని పుట్టింటికి చేరుకుంది. ఈ సందర్భంగా కొద్దిసేపు 'నమస్తే తెలంగాణ'తో ఆమె ముచ్చటిస్తూ తన మనోగతం, అభిప్రాయాలను పంచుకుంది. ఆమె మాటల్లోనే... 'ఆంధ్ర-ఒరిస్సా బార్డర్‌లో కాండమాల్, కలహండి, భోధ్, నాగ్‌పఢ్ తదితర ప్రాంతాల్లో మావోయిస్టు డివిజన్ కమిటీ మెంబర్‌గా పనిచేశా. గిరిజనులు, ఆదివాసీల జీవనం చూశా. వారితో మమేకమై జీవితం కొనసాగించా. ప్రస్తుతం ఆదివాసీలు వేగంగా అభివృద్ధి చెందుతున్నారు. వ్యవసాయం చేస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారు.. నేను మావోయిస్టు ఉద్యమం నుంచి బయటికి వచ్చా. కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో జీవించాలని కోరుకుంటున్నా.. గ్రామాలు గతంలో కాకుండా కొంత అభివృద్ధి చెందాయి. సార్(జంపన్న), నేను ఎక్కడ ఉంటామనేది ఇంకా నిర్ణయించుకోలేదు. ప్రతీ ఒక్కరూ వచ్చి పలకరించడం గొప్ప అనుభూతిని ఇస్తోంది. మా తల్లి ఎంతో సంతోషపడింది. రాజకీయాల్లో ప్రవేశించే ఆలోచన ఇప్పట్లో లేదు. రాజకీయం వేరు కదా.. అన్నింటికీ తట్టుకోవాలి. గత ప్రభుత్వాల మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వం తీరు లేదు. సాధారణ జీవితం గడపాలన్నదే నా కోరిక..' అని చెప్పుకొచ్చింది రజిత.

నేషనల్ స్కాలర్‌షిప్‌లో విద్యార్థి ప్రతిభ

నర్సంపేట,నమస్తేతెలంగాణ: ఇటీవల జరిగిన నేషనల్ స్కాలర్‌షిప్ ఆన్‌లైన్ పరీక్షలో విజ్‌డమ్ పాఠశాల విద్యార్థి రౌతు సిరికి జాతీయ స్థాయిలో ప్రథమ ర్యాంక్ వచ్చినట్లు స్కూల్ డైరెక్టర్ జావిద్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థికి ఐఎస్‌వో సర్టిఫికెట్‌తో పాటు రూ.16,500 స్కాలర్‌షిప్ లభించిందని పేర్కొన్నారు. ఈ విద్యార్థినిని ఆర్డీవో రవి, ఎంఈవో పూర్ణచందర్, సీఐ దేవేందర్‌రెడ్డి, ఎస్సైలు నాగ్‌నాథ్, రాజువర్మ తదితరులు అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ పాల్గొన్నారు.



ఆన్‌లైన్ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

బిట్స్‌లో ముగిసిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

నర్సంపేట రూరల్, జనవరి04: లక్నెపల్లి శివారు బిట్స్‌లో ప్రముఖ సంస్థ ఎఫ్‌ట్రోనిక్స్ మ్యానుఫ్యాక్చరర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ కార్యక్రమంలో గురువారం ముగిసింది. బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు 170 మంది హాజరుకాగా తొలుత ఆన్‌లైన్‌లో ఐక్యూ టెస్ట్ నిర్వహించారు. ఆ తర్వాత టెక్నికల్ టెస్ట్‌లు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చినవారికి ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిహరన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ మోయిద్, ఏవో సతేంద్ర సురేష్, మేనేజర్ పెండ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీ చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం..?

- పోటాపోటీ యత్నాలు
- రోజులు లెక్కిస్తున్నాం.. కౌన్సిలర్లు
- పరకాలలో రాజకీయ వేడి

పరకాల, నమస్తే తెలంగాణ : పరకాల నగర పంచాయతీ చైర్మన్‌పై అన్ని రాజకీయ పక్షాలు అసమ్మతికి రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అధికారపక్ష కౌన్సిలర్లు కూడా మొగ్గుచూపడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. పరకాల నగర పంచాయితీ పాలకవర్గం అవిశ్వాసానికి రంగం సిద్ధం చేసుకుంటున్న తీరు చర్చనీయాంశమైంది. రెండు రోజుల క్రితం మెజారిటీ కౌన్సిలర్లు సమావేశమై అవిశ్వాసానికి కావాల్సిన ఏర్పాట్లు, మిగిలిన సమీకరణలు జరిపే విషయమై చర్చించుకున్నారు. పరకాల నగరపంచాయతీకి 2014లో ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్‌కు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు, బీజేపీ నుంచి ఇద్దరు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరుగురు, బీఎస్పీ ఒకరు, ఇండిపెండెంట్లు ముగ్గురు కలిపి మొత్తం 20 వార్డుల్లో గెలుపొందారు. ప్రజలు పూర్తి మెజారిటీ ఇవ్వకపోవడంతో ఏ ఒక్క పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేకుండా పోయింది. దీంతో టీఆర్‌ఎస్‌తో పాటు ఇండిపెండెంట్, బీజేపీ సభ్యుల మద్దతుతో ఇండిపెండెంట్‌గా గెలుపొందిన మార్త రాజభద్రయ్య చైర్మన్ పదవి చేజిక్కించుకున్నారు. ఆ తర్వాత మారిన రాజకీయ సమీకరణల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. దీంతో టీఆర్‌ఎస్ బలమైన శక్తిగా ఎదిగింది. ఇండిపెండెంట్లు కూడా టీఆర్‌ఎస్‌లో చేరారు. ఇక రాజకీయం వేడెక్కింది. కౌన్సిల్‌లో టీఆర్‌ఎస్ బలమైన శక్తిగా ఎదిగింది. ఆ తర్వాత చైర్మన్‌కు టీఆర్‌ఎస్ శ్రేణులకు, కాంగ్రెస్‌తోపాటు బీజేపీ ఫ్లోర్‌లీడర్‌కు మధ్య కొంత రాజకీయ నిడివి ఏర్పడింది. దీంతో అప్పట్లోనే రెండేళ్లు గడిచిన వెంటనే అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టాలని ప్లాన్ చేసుకున్నారు. కానీ నిబంధనలు సానుకూలంగా లేకపోవడంతో నిమ్మకుండిపోయారు. దీనికి తోడు అధికార పక్షానికి చెందిన నాయకులు కొంత ఊరడించడంతో అసమ్మతి నివురుగప్పిన నిప్పులా కొనసాగుతూ వచ్చింది. ఇక రెండు రోజులుగా పరకాలలో పాలకవర్గ సభ్యులు (కౌన్సిలర్లు) అసమ్మతి కోసం పావులు కదుపుతున్నారు. ఈ మేరకు అధికార పార్టీతో సహా ఏడుగురు కౌన్సిలర్లు సమావేశమై అవిశ్వాసానికి సంబంధించిన అంశంపై చర్చించి సీనియర్ అధికారుల న్యాయ సలహా తీసుకున్నారు. 2018 జూలై 4 నాటికి కార్యవర్గం ఏర్పాటై నాలుగేళ్లు పూర్తవుతుంది. ఈ గడువుకు 90 రోజుల ముందుగా అవిశ్వాస నోటీసు ఇవ్వాలని సలహా పొందిన వీరు రోజులు లెక్కిస్తున్నారు. సరిగ్గా 2018 మార్చి 3న అవిశ్వాసానికి నోటీసు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అప్పుడు అధికారులకు ఫిర్యాదు చేయాలని, ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరితోపాటు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి వారి ఆశీస్సులు కూడా పొందాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. సమీకరణలు ఒకవైపు కొనసాగుతుండగా తమ పదవులను కాపాడుకునేందుకు కీలక పదవుల్లోని ఇద్దరు నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకుల వెంట తిరుగుతున్నట్లు తెలిసింది. దీంతో నగరపంచాయతీలో రాజకీయ వేడి అలుముకుంది.



నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00, 2.15, 6.00, 9.15PM
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11.15AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11.30 AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిపిఎల్ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45, 2.45, 6.45, 9.45

ప్రసాడ్స్ ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ - పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మిరాజ్ శాలిని శివాని - ఎల్.బి.నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఐ.ఎస్.ఎల్.క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి. 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా: రాధిక - వరంగల్, అశోక - హన్మకొండ, లక్ష్మి - మహబూబాబాద్, భవాని - కాజీపేట్, తిరుమల - పాలకుర్తి, మోహన్ - కేసముద్రం, జయశ్రీ - నర్సంపేట్, ఊర్వశి - భూపాలపల్లి, లక్ష్మి - మరిపెడ, జయ డీలక్స్ - పరకాల, రామకృష్ణ - తొర్రూర్, సస్తినిమా - కమలాపూర్ (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా: వినోద - ఖమ్మం, దుర్గ - కొత్తగూడెం, ఉదయభాస్కర్ - భద్రాచలం, సాయిబాలాజీ - సత్తుపల్లి, వెంకటేశ్వర - పాల్వంచ, సీతారామ - మణుగూరు, శ్రీ దుర్గ - బోనకల్, జగదాంబ - ఐదంపేట్

కరీంనగర్ జిల్లా: తిరుమల - కరీంనగర్, మమ్త అశోక - గోదావరిఖని, బాలాజీ - జగిత్యాల, విమల్ - సిరిసిల్ల, వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్, వెంకటేశ్వర - కమాన్‌పూర్, శ్రీనివాస - పెద్దపల్లి, లక్ష్మి - మెట్‌పల్లి, లక్ష్మి - కోరుట్ల, అన్నపూర్ణ - హుజురాబాద్, మురళి డీలక్స్ - జమ్మికుంట, శ్రీ రాజరాజేశ్వర - వేములవాడ

నిజామాబాద్ జిల్లా: విజయ - నిజామాబాద్, ప్రియా 35ఎంఎం - కామారెడ్డి, వెంకటేశ్వర - బోధన్, మహేశ్వరి - బాన్సువాడ, వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా: కళాంజలి - ఇల్లందు, శాంతి - మధిర, సాయి సుమన్ - అశ్వారావుపేట, రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల, మెహర్ రంగ - వర్ర, తిరుమల - మహబూబ్‌నగర్, శ్రీనివాస - వనపర్తి, శ్రీనివాస - గద్వాల్, బాబా 70 - నారాయణపేట్

శ్రీనివాస - జడ్చర్ల, రవి - నాగర్‌కర్నూల్, పరమేశ్వరి - కొత్తకోట, నేషనల్ - కల్వకుర్తి, వెంకటేశ్వర - కొల్లాపూర్, వెంకట్రమణ - మక్తల్, శివసాయి - ఐజ, శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా: వెంకటేశ్వర - మిర్యాలగూడ, 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం, కిశోర్ - సూర్యాపేట్, వెంకటేశ్వర - కోదాడ, లక్ష్మి - యాదగిరిగుట్ట, భద్రాద్రి - భువనగిరి, శ్రీనివాస - చౌటుప్పల్, వెంకటేశ్వర - నకిరేకల్, మనోజ్ - దేవరకొండ, మహేశ్వరి - తిరుమలగిరి, సత్యనారాయణ - చండూర్, సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా: మహేశ్వరి - ఆదిలాబాద్, శ్రీనివాస - మంచిర్యాల, నారాయణ - నిర్మల్, బాలాజీ - బెల్లంపల్లి, తిరుమల - సిర్పూర్‌కాగజ్‌నగర్, మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా: సినీమ్యాక్స్ - మెదక్, సీతారామ - సిద్దిపేట, రుక్మిణి - సంగారెడ్డి, మహేశ్వరి - జహీరాబాద్, సంతోష్ - గజ్వేల్, శ్రీనివాస - దుబ్బాక, సాయి డీలక్స్ - నర్సాపూర్, సాయిరాం - రామాయంపేట్, సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా: సినీమ్యాక్స్ - వికారాబాద్, చంద్ర - తాండూరు, శారద - పరిగి, సాయిబాబా - శంకర్‌పల్లి, వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా: పద్మనాభ - రాయచూర్, కనకదుర్గ - గంగావతి, కొల్హాలి - సింధనూర్, శివే - కొప్పల్, అపర్ణ - మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

'అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి'

నర్సంపేట,నమస్తేతెలంగాణ: అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ కార్యదర్శులు కొలికపోగు వెంకటేశ్వర్‌రావు, కల్లెపెల్లి ప్రణయదీప్ మాదిగ కోరారు. గురువారం నర్సంపేటలో అమరువీరుల జంక్షన్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విజయ్, కవిత, రాజశేఖర్, యాకూబ్, శోభన్‌బాబు, వీరస్వామి, బాబు, రవి, అఖిల్,గణేశ్, అజయ్, రాజ్‌కుమార్,చందు,అరుణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలి'

చెన్నారావుపేట,జనవరి04: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దును కోరుతూ ఈ నెల 7న ఆదివారం నిర్వహించనున్న ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈఏ సంఘం మండల అధ్యక్షుడు శీలం మల్లయ్య, కార్యదర్శి నీలం రమేశ్ కోరారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని ఎల్లాయగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఆయుత ధర్మదీక్ష వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. గజ్వేల్‌లో ఈ దీక్షా కార్యక్రమం జరుగుతుందని ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం కోశాధికారి కొత్తపెల్లి శ్రీనివాస్, గిర్దావర్ రషీద్, వీఆర్వో హరికృష్ణ, నాగేందర్, లక్ష్మీనారాయణ, రాణి, సువర్ణ, రాజు, రమ, రామారావు పాల్గొన్నారు.

6,7 తేదీల్లో రాజకీయ శిక్షణా తరగతులు

నర్సంపేట,నమస్తేతెలంగాణ: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6,7 తేదీల్లో సామాజిక రాజకీయ అవగాహనను పెంచేందుకు రాజకీయ శిక్షణా తరగతులను నాగార్జున సాగర్‌లో నిర్వహిస్తున్నట్లు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి యాకయ్య కోరారు. గురువారం నర్సంపేట ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం శిక్షణా తరగతుల పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో మెజార్టీగా 18 శాతం మాదిగలు, మాదిగ ఉపకులాలకు చెందిన వారు ఉన్నారని అన్నారు. వర్గీకరణ కోసం మాదిగలు మహోద్యమానికి సిద్ధం కావాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు అందరూ హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మంద ప్రకాశ్, చిలపాకబాబు, బరిగెల ఐలయ్య, ఆరెపెల్లిబాబు, కొత్తి వెంకన్న, సమ్మయ్య, దేవేందర్,రాజు, యాకూబ్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్‌టీఎస్ నాయకులు



వెంకట్రాంను సన్మానిస్తున్న బానోత్ రేవంత్, సభ్యులు

గ్రామీణ యువకుల్లోనే ప్రతిభ

యంగ్ ఇండియా-రన్‌ఫర్ ఇండియా వ్యవస్థాపకుడు బానోత్ రేవంత్

దుగ్గొండి, జనవరి04: గ్రామీణ ప్రాంత యువకుల్లోనే ప్రతిభ దాగి ఉంటుందని యంగ్ ఇండియా-రన్‌ఫర్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు బానోత్ రేవంత్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని మందపల్లి గ్రామశివారులోని పీజీతండాకు చెందిన నూనావత్ వెంకట్రాంనాయక్ ఉత్తమసేవలకుగాను సీఐగా ప్రమోషన్ పొందిన అనంతరం స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా 'యంగ్ ఇండియా-రన్‌ఫర్ ఇండయా' వ్యవస్థాపకుడు బానోత్ రేవంత్‌నాయక్ అధ్వర్యంలో వెంకట్‌రాం నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులు లక్ష్యాన్ని ఎంచుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యంగ్ సంస్థ మండలాధ్యక్షుడు వినోద్‌కుమార్, సభ్యులు దిలీప్, రాకేశ్, నూనావత్ రాజశేఖర్ జాదవ్, యాకూబ్, రాజేందర్, ప్రణయ్ పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న అశోక్ కుమార్

గీసుగొండ: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన గోదాసి ఆశోక్ కుమార్ ప్రజాసంక్షేమం కోసం చేస్తున్న కృషిని గుర్తించి గురువారం ఆయనకు సావిత్రీబాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు అందజేశారు. హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యవస్థపక అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు ప్రశంసా పత్రంతో పాటు ఆవార్డును అందజేశారు. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా కార్యదర్శి వల్లెం శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

రూరల్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారిగా మాధవి

పోచమ్మమైదాన్: వరంగల్ రూరల్ జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారిణిగా ఎన్ మాధవికి పోస్టింగ్ ఇచ్చారు. ఈ మేరకు ఆమె వరంగల్ ములుగు రోడ్డులోని ప్రభుత్వ బాలుర ఐటీఐ క్యాంపస్‌లోని రూరల్ ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన నిరుపమ తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు బదిలీపై వెళ్లారు.

దూర విద్య డిగ్రీ అర్హత పరీక్షకు దరఖాస్తులు

హన్మకొండ, నమస్తేతెలంగాణ: కేయూ దూర విద్యాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిగ్రీ బీఏ, బీకాం. జనరల్, కంప్యూటర్స్ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హత పరీక్ష నోటీఫికేషన్‌ను విడుదల చేసినట్లు దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ దినేశ్‌కుమార్ తెలిపారు. అర్హత పరీక్ష దరఖాస్తు ఫారాలను కేయూ దూర విద్యాకేంద్రం, తెలంగాణలోని అన్ని అధ్యయన కేంద్రాల్లో లభిస్తాయని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను 22వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. 28న పరీక్ష ఉంటుందని పూర్తి వివరాలకు www. sdlce. com.inను సందర్శించాలని తెలిపారు.

ప్రజల నుంచి ఆశించకుండా పనిచేయాలి

- పోలీస్ వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కోల్పోనివ్వొద్దు
- ప్రజలతో వ్యవహరించే తీరుతోనే ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు
- తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి


వివిధ స్టేషన్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న డీజీపీ


పోలీస్ టవర్ నమూనా చిత్రపటాన్ని పరిశీలిస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి


పుష్పగుచ్ఛం ఇస్తున్న పోలీస్ అమరవీరుల కుటుంబాల సంఘం సభ్యులు


కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ ఆమ్రపాలి

నయీంనగర్, జనవరి 04 : ప్రజల నుంచి ఎలాంటివి ఆశించకుండా పోలీసులు పని చేయాలని రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి పోలీస్ అధికారులకు సూచించారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలిసారి గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. సీపీ సుధీర్‌బాబు, కలెక్టర్ ఆమ్రపాలితో కలిసి కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంట్రల్‌ను డీజీపీ ప్రారంభించి పని తీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. అనంతరం కమిషనరేట్‌లో నూతనంగా నిర్మించనున్న పోలీస్ టవర్స్ పనులను పర్యవేక్షించారు. వివిధ స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జరిగిన నేరాలు, తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. కమిషనరేట్ నుంచి 3 గంటలకు ఆర్ఈసీకి వెళ్లి కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వరంగల్‌లో చేపట్టిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీజీపీ మాట్లాడారు. వరంగల్ నగరాన్ని రాష్ట్రంలోనే రెండో నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వం లక్ష్యమని, అందుకోసం నగరాన్ని సేఫ్ అండ్ సెక్యూర్ నగరంగా మార్చాలని సీఎం ప్రయత్నిస్తున్నారన్నారు. తద్వారా దేశం నలుమూలల నుంచి కంపెనీలు వచ్చి పెట్టుబడి పెట్టడం వల్ల నగరాభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పోలీస్ సేవలందించాలని, పోలీస్ అవసరాల కోసం ప్రజలపై ఆధారపడొద్దన్నారు. పోలీస్ అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు నచ్చే విధంగా పని చేయాలని తద్వారానే ప్రభుత్వానికి కీర్తి ప్రతిష్టలు వస్తాయన్నారు. పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని కోల్పోకుండా పని చేయాలన్నారు. ప్రజలు, ప్రభుత్వ విభాగాల సమన్వయంతో పోలీసులు పని చేయాల్సి ఉం టుందన్నారు. నేరాల నియంత్రణకు ఆధునిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బందిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా అధికారులు అవగహన కల్పించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఒకే పోలీస్ విధానంతో నాణ్యమైన సేవలందించడానికి పోలీస్ వ్యవస్థ పని చేయబోతుందన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే పెట్టుబడుల పెట్టడానికి ఉత్సాహం చూపుతారని దాని ద్వారా అభివృద్ధి చెందడంతో పాటు యువత ఉద్యోగ ఉపాధి దొరుకుంతుందన్నారు. నేరస్తులు తప్పు చేస్తే ఎక్కడ దొరికిపోతామో అనే విధంగా పోలీస్ వ్యవస్థలో మార్పులు వచ్చాయన్నారు. బాధితులు స్టేషన్‌కు వచ్చినా, అధికారులు ప్రజల వద్దకు వెళ్లినా వారి అవసరాలను గుర్తెరిగి వ్యవహరించాలన్నారు.ప్రజల మనోభావాలు తెలుసుకోవడానికి,పోలీస్ పని విధానం తెలుసుకోవడానికి త్వరతోనే థర్డ్ కాల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు డీజీపీ తెలిపారు. దీని ద్వారా సమస్యలు తెలుసుకోవడంతో పాటు అధికారుల పని విధానంపై రేటింగ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కొన్ని బ్యాచ్‌లకు సంబంధించిన సిబ్బంది పదోన్నతుల విషయాల్లో కోర్టు చిక్కులు ఉన్నాయని ఒక్కొక్కటి పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. పదోన్నతుల్లో జాప్యం లేకుండా రిటైర్‌మెంట్ రోజే ఖాళీలన్నింటికీ పదోన్నతులను కల్పిస్తున్నామన్నారు.

హెలికాప్టర్‌లో వచ్చిన డీజీపీ

మేడారం, మహబూబాబాద్ పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 1.30 తర్వాత ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్‌కు డీజీపీ మహేందర్‌రెడ్డి, ఐజి నాగిరెడ్డి హెలికాప్టర్‌లో చేరుకున్నారు. డీజీపీకి పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, డీసీపీలు మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అడిషనల్ డీసీపీలు అశోక్‌కుమార్, మురళీధర్, పూజ, ఏసీపీలు జనార్దన్, సదానందం, రాజేంద్రప్రసాద్, సిఐలు సదయ్య, కిశోర్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

డీజీపీని కలిసిన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు

ఆర్ఈసీలో పోలీస్ అధికారులతో సమావేశమై తిరిగి హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో పోలీస్ అమరవీరుల కుటుంబాల సంఘం అధ్యక్షురాలు చిలువేరే రమాదేవి, కార్యదర్శి రేణుక, సభ్యులు స్వరూప, నిర్మల డీజీపీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

శభాష్.. పోలీస్

- ప్రజల్లో నమ్మకం పెంపొందించాం
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో చేరువయ్యాం
- ఎస్పీ కోటిరెడ్డి సేవలు భేష్
- నేరాల అదుపులో మహబూబాబాద్ జిల్లా పోలీసులు ఆదర్శం
- డీజీపీ మహేందర్‌రెడ్డి
- జిల్లా పోలీస్ కార్యాలయానికి డీజీపీ స్థల పరిశీలన



జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న డీజీపీ మహేందర్‌రెడ్డి, స్వాగతం పలుకుతున్న ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్, నమస్తేతెలంగాణ, జనవరి 04: 'నేరాల అదుపులో జిల్లా పోలీసులు బాగా పని చేస్తున్నారు.. తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువయ్యాం.. పోలీసులంటే నమ్మకం కలిగించాం' అని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) కే మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మహబూబాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్ ద్వారా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో దిగారు. ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి డీజీపీకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పట్టణ శివారు ఇల్లెందు రోడ్డులోని గుమ్ముడూరు ప్రాంతం సర్వే నంబర్ 287లో 30 ఎకరాల ప్రభుత్వ భూమిలో అత్యాధునిక వసతులతో రూ. 28.5 కోట్ల నిధులతో నిర్మించనున్న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ అభివృద్ధి సంస్థ ఇంజినీర్లు భవనానికి సంబంధించిన మ్యాప్‌లను డీజీపీకి చూపించారు. దీంతో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని ఇంజినీర్లకు మహేందర్‌రెడ్డి సూచించారు. అనంతరం ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు జిల్లా పోలీసుల నుంచి డీజీపీ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అధికారులకు దిశానిర్దేశం

నేరాల అదుపు, శాంతిభద్రతల పరిరక్షణ అంశంపై డీజీపీ మహేందర్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో ఏడాది కాలంగా చేపట్టిన కార్యక్రమాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్పీ కోటిరెడ్డి డీజీపీకి వివరించారు. జిల్లాలో వేళ్లూనుకున్న సారా తయారీ, విక్రయాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. నిషేధిత గుట్కాలు, నల్లబెల్లం విక్రయాలు, అక్రమంగా రేషన్ బియ్యం తరలించే ప్రక్రియకు అడ్డుకట్ట వేయగలిగామన్నారు. వివిధ నేరాలను అదుపు చేయడంలో ఎక్కడికక్కడే కౌన్సెలింగ్ నిర్వహించి, ప్రజలను చైతన్యం చేసినట్లు వివరించారు. ఈవ్‌టీజింగ్ సమస్యను అధిగమించేందుకు ఏర్పాటు చేసిన షీటీమ్స్‌తో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు.

అక్రమదారులపై ఉక్కుపాదం: ఎస్పీ కోటిరెడ్డి

మావోయిస్టుల పేరిట చందాలు, దందాలు కొనసాగిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపి సత్ఫలితాలు సాధించామని మహేందర్‌రెడ్డికి ఎస్పీ వివరించారు. కఠినంగా వ్యవహరించడంతో ఒక్కొక్కరుగా పోలీసుల ఎదుట లొంగిపోతున్న విషయాన్ని డీజీపీ దృష్టికి తీసుకొచ్చారు. మట్కా, పేకాట, జూదంపై ప్రత్యేక నిఘా పెంచామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడుతున్నట్లు వివరించారు. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెంట్ తప్పనిసరి చేస్తున్నట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలతోపాటు జర్నలిస్టులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఫ్రెండ్లీ క్రీడాపోటీలు నిర్వహించినట్లు డీజీపీకి వివరించారు.

పోలీసులకు ప్రజలే బాస్‌లు: డీజీపీ

ప్రజలే పోలీసులకు అంతిమంగా బాస్‌లు అని డీజీపీ అన్నారు. వారు వివిధ రూపాల్లో చెల్లించే పన్నుల ద్వారా మనకు జీతాలు వస్తున్నాయనే విషయాన్ని మరువొద్దన్నారు. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించడమే తమ ఉద్యోగ ధర్మమని గుర్తుచేశారు. తాను డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాలను సందర్శిస్తున్నట్లు చెప్పారు.

తెలంగాణ పోలీస్ నం.1

దేశంలోనే తెలంగాణ పోలీస్ నెం.1గా నిలిచేందుకు అధికారుల నుంచి సిబ్బంది వరకూ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని డీజీపీ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అందుకనుగుణంగా పోలీసుల పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. సమష్టి కృషితో నేరాలను అదుపు చేయాలన్నారు. నేరాలు చేసే వారికి తప్పనిసరిగా శిక్ష పడేలా చూడాలన్నారు. తద్వారా పోలీసులంటే ప్రజల్లో నమ్మకం పెంపొందుతుందని వివరించారు. కార్డన్ సెర్చ్ సత్ఫలితాలు ఇస్తోందన్నారు. ఇటీవలి కాలంలో కార్డన్ సెర్చ్ చేయాలని పోలీసులను ప్రజలు కోరుతుండడం శుభపరిణామమన్నారు.

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని డీజీపీ స్పష్టం చేశారు. 2018లో టెక్నాలజీ వైపు దృష్టి సారించిన రాష్ట్ర పోలీసుల లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు టీఎస్-యాప్‌ను అభివృద్ధి చేశామన్నారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, అత్యవసరంగా స్పందించడం, నేరాలను నిరోధించడం, ట్రాఫిక్ సమస్యలను అధిగమించడం, అవసరమైన సమాచారాన్ని సేకరించడం, నేరాల విచారణ తదితర పనులు పోలీసుల్లో ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు. ఈ సందర్భంగా 2018 సంవత్సరాన్ని ఇయర్ ఆఫ్ టెక్నాలజీ, సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌గా డీజీపీ ప్రకటించారు. పోలీసులు టెక్నాలజీని వినియోగించాలన్నారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూరితంగా వ్యవహరించాలని సూచించారు.

పోలీసుల పద్ధతుల్లో మార్పులు

ప్రజలు నచ్చే, మెచ్చే విధంగా పోలీసుల పద్ధతుల్లో మార్పులు తీసుకొచ్చామని డీజీపీ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో సమీక్ష అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేందర్‌రెడ్డి మాట్లాడారు. సమాజంలో నేరాల అదుపునకు అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాలతో కూడిన పోలీసింగ్ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నామన్నారు. అన్ని జిల్లాల్లో నూతనంగా నిర్మించే జిల్లా పోలీస్ కార్యాలయాల స్థలాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. 24/7, 365 రోజులు పని పద్ధతులను పోలీసు శాఖ అమలు చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు సుభిక్షంగా ఉన్నాయని స్పష్టం చేశారు.

ఎస్పీ కోటిరెడ్డి సేవలు అభినందనీయం

జిల్లాలో నేరాల అదుపునకు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్న ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి సేవలు అభినందనీయమని డీజీపీ మహేందర్‌రెడ్డి అన్నారు. వివిధ అంశాల్లో ఆధునిక పోలీసింగ్ విధానాలు పాటిస్తూ జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు చేపట్టిన కార్యక్రమాలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్రంలోనే మహబూబాబాద్ జిల్లా పోలీసులు నెం.1 స్థానంలో నిలిచేలా ఇక్కడి పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయించడంలో ఎస్పీ కోటిరెడ్డి చేస్తున్న కృషిని డీజీపీ ప్రశంసించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


రాము (ఫైల్)

నెక్కొండ, జనవరి04 : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని పనికర గ్రామంలోని దీక్షకుంట క్రాస్ రోడ్డుపై బుధవారం రాత్రి జరిగింది. నెక్కొండ ఎస్సై నవీన్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని దీక్షకుంట గ్రామానికి చెందిన కాసుల రాము (25) నెక్కొండ నుంచి బైక్‌పై ఇంటికి వెళ్తున్నాడు. దీక్షకుంట క్రాస్ రోడ్డు వద్ద ఆగిఉన్న డీసీఎంను ఢీ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే నర్సంపేట ఏరియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ రాము మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.


ఖాళీ కుర్చీకి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి నాయకులు

'ఏఎస్‌డబ్ల్యూవో అందుబాటులో ఉండాలి'

నర్సంపేట,నమస్తేతెలంగాణ: నర్సంపేటలోని సాంఘిక సంక్షేమ డివిజన్ అధికారి అందుబాటులో ఉండకపోవడం వల్ల విద్యార్థులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మంద నరేశ్, బోట్ల నరేశ్, దళిత విద్యావంతుల వేదిక డివిజన్ అధ్యక్షుడు బట్టు సాంబయ్య ఆదివాసీ సం ఘం నాయకుడు సునీల్ ఆరోపించారు. గురువారం నర్సంపేటలోని ఏఎస్‌డబ్ల్యూవో అధికారి కార్యాలయానికి వెళ్లి ఖాళీ కుర్చీకి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు యోగక్షేమాలు చూడాల్సిన అధికారి ఇష్టం వచ్చినప్పుడు వచ్చి వెళ్తున్నారని ఆరోపించారు. నర్సంపేట డివిజన్‌లో ఐదు ఎస్సీ హాస్టళ్లు ఉన్నప్పటికీ వాటిని తనిఖీ చేయడంలేదని, హెల్త్ క్యాంపులను నిర్వహించడంలేదని ఆరోపించారు. వెంటనే పైఅధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో భరత్, సమీర్, సంపత్, విష్ణు, ప్రశాంత్, జీవన్ పాల్గొన్నారు.


బాలవికాస ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున ఆనాథ పిల్లలు

'అనాథలను ఆధరించాలి'

గీసుగొండ : సమాజంలో ఎవరూ అనాథలు కారని కష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని బాలవికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత అన్నారు. ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిలో బలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆరు మండలాల్లోని అనాథ పిల్లలకు బాలవికాస అండగా ఉండి వారిని చదివిస్తోందని అన్నారు. అందులో భాగంగా గురువారం అనాథ పిల్లల జన్మదిన వేడుకలను బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనాథ బాలలు, వృద్ధులపై ప్రతిఒక్కరూ ఆధరణ చూపించాలని అన్నారు. అనంతరం సంరక్ష దవాఖాన డాక్టర్ మోహన్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో కళ్యాణి దవాఖాన డాక్టర్ స్వామి, దామోదర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూసం రాజమౌళి, వివిధ కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు బహూకరణ

శాయంపేట, జనవరి 4 : శాయంపేట మండలం పెద్దకోడెపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఇరుసవడ్ల రాజు గురువారం విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని రూ.1500 విలువ చేసే పెన్నులను వి ద్యార్థులకు అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బద్దం సు దర్శన్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రంగారెడ్డి, సదయ్య, రాజేశ్, మొగిలి, కిషన్, సతీశ్, కుమార్ ఉన్నారు.

వందశాతం మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

జిల్లా ప్రరిశ్రమల శాఖ జీఎం హరిప్రసాద్


ఓడీఎఫ్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జీఎం

శాయంపేట, జనవరి 4 : ప్రతి గ్రామంలోను వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జీఎం, మండల ప్రత్యేక అధికారి హరిప్రసాద్ అన్నారు. మండలంలోని పత్తిపాక గ్రామంలో ఓడీఎఫ్‌పై గురువారం తెల్లవారుజామున ఈవోపీఆర్‌డీ సరస్వతితో కలిసి మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చేందుకు ప్రతి అధికారి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉంటేనే జిల్లా ఓడీఎఫ్‌గా మారుతుందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎవరైనా మరుగుదొడ్డిని కట్టుకోకుండా నిర్లక్ష్యం వహించినట్లైతే వారికి ప్ర భుత్వ పథకాలు అందవని హెచ్చరించా రు. పింఛన్, రేషన్, కరెంటును నిలిపివేసే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే తప్పకుండా ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలన్నారు. ప్రజలు సహకరించాలని కోరా రు. కార్యక్రమంలో క్షేత్ర సిబ్బంది ఉ న్నారు.

హైవేపై ట్రాఫిక్ జామ్..

ఇబ్బందులు పడిన ప్రయాణికులు


హైవేపై నిలిచిపోయిన వాహనాలు

శాయంపేట, జనవరి 4 : మండలంలోని మాందారిపేట స్టేజీ వద్ద జాతీయ రహదారిపై గురువారం ట్రాఫిక్‌జామ్ కావడంతో గంటకుపైగా వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వివరోల్లోకి వెళ్తే.. పోలీసులు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఇటీవలే హైవేపై రేడియమ్ స్టిక్కర్లున్న డ్రమ్ములను ఏర్పాటు చేశారు. మాందారిపేట స్టేజీ వద్ద పెట్టి న డ్రమ్ముల వద్ద లారీ ఆగిపోవడంతో ఎదురుగా వచ్చిన లారీలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పరకాల నుంచి వస్తు న్న బస్సులు, లారీలు కిలోమీటరు మేర నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడ్డారు. రేడియం డ్రమ్ముల నుంచి లారీ కదలకపోవడంతో అక్కడున్న స్థానికులు డ్రమ్ములను తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసినట్లు చెప్పారు. అయితే పోలీసులు తక్షణం అక్కడికి చేరుకోకపోవడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

టీఆర్ఎస్ అనుబంధ కమిటీల ఎన్నిక


నూతన కార్యవర్గంతో జిల్లా జాగృతి అధ్యక్షుడు బాలకృష్ణ

గీసుగొండ, జనవరి 04 : మండలంలోని కోనాయిమాకుల గ్రామంలో గురువారం టీఆర్ఎస్ అనుబంధ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకున్నట్లు జాగృతి జిల్లా అధ్యక్షుడు యార బాలకృష్ణ తెలిపారు. తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం గ్రామశాఖ అధ్యక్షుడిగా డోలి రాజుకుమార్, ఉపాధ్యక్షుడిగా కాందారి సంతోష్, ఎన్నికయ్యారు. టీఆర్ఎస్వీ గ్రామశాఖ అధ్యక్షుడిగా వరికేల గోపాల్, కార్యదర్శి లోకటి రాజు, చల్లా యువసైన్య గ్రామశాఖ అధ్యక్షుడిగా రగుసాల రంజిత్, కార్యదర్శి పోలీసు ఆనంద్, మండలంలో టీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుంచి టీఆర్ఎస్ అనుబంధ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డోలి రాధాబాయి, మండల పార్టీ అధ్యక్షుడు పోలీసు ధర్మారావు, స్థానిక గ్రామపార్టీ అధ్యక్షుడు రమేశ్, చిన్ని, వెంకట్, అజారుద్దీన్, కోట ప్రమోద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

శాయంపేట : పీఆర్‌టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మండల పరిషత్‌లో గురువారం జరిగింది. ఎంపీపీ బాసాని రమాదేవి, తహసీల్దార్ వెంకట్ భాస్కర్, ఎంఈవో సుజన్‌తేజ, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సామల పట్టాభి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పట్టాభి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యా రంగంలోని సమస్యలను పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందున్నదన్నారు. ఉద్యోగులకు పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించాలన్నారు. ఏకీకృత సర్వీసు రూల్స్‌ను వెంటనే అమలు చేయాలని కోరారు. సర్వశిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల శాఖ ప్రధాన కార్యదర్శి మహేందర్, రాష్ట్ర కార్యదర్శి రమేశ్‌బాబు, జిల్లా కార్యదర్శి శారూన్, జిల్లా ఉపాధ్యక్షుడు మధు, మంత్రి శ్రీనివాస్, మండల కార్యదర్శులు ఉమాదేవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు రమేశ్, సుధాకర్, రాజిరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంఈవో, తహసీల్దార్



మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారులు



భూములను పరిశీలిస్తున్న అధికారుల బృందం

టెక్స్‌టైల్ పార్కుకు భూములు అనుకూలం

- పార్కు భూములను పరిశీలించిన దక్షిణ కొరియాబృందం
- ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నది

గీసుగొండ జనవరి 04 : టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి భూములు అనుకూలంగా ఉన్నాయని దక్షిణకొరియా బృందం అధికారులు అన్నారు. గురువారం మండలంలోని శాయంపేటలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగా టెక్స్‌టైల్ పార్కు భూములను టీఎస్ఐఐసీ అధికారులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా పార్కు నిర్మాణ భూముల్లో తిరిగి ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. ప్రధానంగా రోడ్డు , నీటివసతులతో పాటు విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని వారు కోరారు. అనంతరం బృందానికి టీఎస్ఐఐసీ జోనల్ మేనేజర్ రాథన్‌రాథోడ్ పార్కు భూముల్లో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను వివరించారు. టెక్స్‌టైల్ నిర్మాణానికి ప్రభుత్వం అన్ని రకాల అనుమతులను ఇచ్చినట్లు వారికి తెలిపారు. ప్రభుత్వం 12 వందల ఎకరాల భూములను సేకరించడమే కాకుండా సేకరించిన భూమి చూట్టు రూ. 4 కోట్లతో ఫెన్సింగ్ నిర్మాణాన్ని చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పార్కుకు రావడానికి వరంగల్ ప్రధానరోడ్డు నుంచి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. ఇప్పటికే 14 కంపెనీలు ఎంవోయూను కదుర్చుకున్నాయన్నారు. అనంతరం బృందం సభ్యులు మాట్లాడుతూ.. సైట్ పార్క్‌కు అన్ని రకాలుగా సౌకర్యవంతంగా ఉందన్నారు. అంతేకాకుండా రైల్వే మార్గం కూడా అందుబాటులో ఉందని చెప్పారు. టెక్నికల్‌గా కంపెనీ నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్. మేనేజర్ రాందాస్, టీఎస్ఐఐసీ కన్సల్‌టెన్సీ జ్ఞానేశ్వర్ మల్లీ, విద్యుత్ శాఖ డీఈ విజయ్‌చందర్‌రెడ్డి , అధికారులు పాల్గొన్నారు.

నేడు మండలానికి డిప్యూటీ సీఎం కడియం రాక

నర్సంపేట రూరల్ : మండలంలోని ఇటుకాలపల్లి, రాజుపేట, ముత్తోజిపేట, కమలాపురం గ్రామాల్లో శుక్రవారం రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న పల్లె ప్రగతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి రానున్నట్లు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు మచ్చిక నర్సయ్య, గూళ్ల అశోక్‌కుమార్ తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాజుపేట గ్రామ పంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ప్రారంభిస్తారని తెలిపారు. డిప్యూటీ సీఎంతో పాటు ఎంపీ అజ్మీర సీతారాంనాయక్, ఎమ్మెల్సీ బోడకుంట్ల వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గద్దల పద్మ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రజనీకుమార్

మంత్రి హరీశ్‌రావును కలిసిన గూడెప్పాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్

ఆత్మకూరు : భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావును గురువారం గూడెప్పాడ్ మార్కెట్ చైర్మన్ బండి రజనీకుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గూడెప్పాడ్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యే క దృష్టి పెట్టాలని ఆయన మంత్రికి విన్నవించుకున్నారు.

స్పోకెన్ ఇంగ్లిష్‌లో ఉచిత శిక్షణ

సుబేదారి : చంద్రశేఖర్ సబ్బవరపు పౌండేషన్ ఆధ్వ ర్యంలో ఉచితంగా స్పొకెన్ ఇంగ్లిష్, కార్పొరేట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ప్రసాద్ జమ్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు హన్మకొండ నక్కలగుట్ట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పక్క వీధిలోని కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు 8106007006ను సంప్రదించాలన్నారు.

ఉత్తమ విద్యను అందించాలి : డీఈవో

హన్మకొండ, నమస్తేతెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉత్తమ విద్యను అ ందించాలని వరంగల్ అర్బన్, రూరల్ జిల్లా విద్యా శాఖాధికారి కే నారాయణరెడ్డి సూచించారు. తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచ ర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) రూరల్ జిల్లా ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్‌ను ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కడారి భోగేశ్వర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు శ్రీనివాసరావు, భీమళ్ల సారయ్య, రత్నం, వెంకటేశ్వర్లు, రాధాకృ ష్ణారావు, సతీశ్, ప్రకాశ్, శ్రీనివాసరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కల్లెడ గడిలో పరిసరాలను శుభ్రం చేస్తున్న వివిధ గ్రామాల ప్రజలు

కల్లెడ గడిని పునఃప్రారంభించాలి

- ఆరు నెలలుగా మూతపడిన గడి
- 88 ఏళ్ల గడిని కాపాడండి
- 19 గ్రామాల ప్రజల వేడుకోలు

సంగెం,(పర్వతగిరి) , జనవరి 04 : ఎంతో చరిత్ర కలిగిన కల్లెడ గడిని పునఃప్రారంభించాలని కోరుతూ మండలంలోని 19గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు. 88 ఏళ్ల క్రితం కల్లెడ దొర నిర్మించిన గడి చరిత్రలో ప్రాచూర్యం పొందిందన్నారు. 7ఎకరాల స్థలంలో ఉన్న గడి అందులోని భవనాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకునేవన్నారు. 27 ఏళ్ల క్రితం గడిలో ఓ పాఠశాలను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల ఉన్న 19 గ్రామాల విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందించినట్లు తెలిపారు. ఈ పాఠశాలలో ఎందరో విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. బడిలో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు డబ్బులు లేకపోయినా చదువు చెప్పేవారని పేర్కొన్నారు. దీంతో చుట్టుపక్కల 19 గ్రామాల నుంచి ఈ పాఠశాలకు విద్యార్థులు ఎక్కువగా వచ్చే వారన్నారు. నాణ్యమైన విద్యా ప్రమాణాలు పాఠించే పాఠశాలగా రాష్ట్రంలోనే ఆ పాఠశాలకు మంచి పేరు వచ్చిందన్నారు. అలాంటి పాఠశాల 6 నెలలుగా కొన్ని కారణాతో మూతపడిందని చెప్పారు. ముప్పై ఏళ్లుగా తమ పిల్లలను చక్కగా చదివించుకున్న పాఠశాల మూసివేయటంతో తమ పిల్లల చదువు ఆగమ్య గోచరంగా తయారైందన్నారు. 19 గ్రామాలకు చెందిన ప్రజలు,విద్యార్థులు,పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాలకు వచ్చి గడిలో ఉన్న చెత్తా చెదారాన్ని తొలగించారు. మళ్లీ మా బడి మాకు కావాలని వారు వేడుకుంటున్నారు. 8వ తరగతి, ఇంటర్మీడియట్‌లో కల్లెడ గడిని పాఠ్యాంశాల్లో చేర్చారన్నారు. గడిలో గతంలో ఎన్నో సినిమా షూటింగ్‌లు కూడా జరిగాయని చరిత్ర కలిగిన గడిని నిరూపయోగంగా ఉంచకుండా, ఉపయోగంలోకి తీసుకరావటం కోసం గడి బడిని పునఃప్రారంభించాలని కోరారు.